తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం
13 ఆగష్టు 2026

పేజీలు : 8

Follow :

సిరికొండ, ఆగస్టు 12 (జనంసాక్షి):
ఎన్నికల సమయంలో మహిళలు, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ఎదురుచూపులుగా మారాయని మహిళలు, బీడీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటుతున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద కుటుంబ పెద్ద మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం హామీపై ఇప్పటికీ స్పష్టమైన విధివిధానాలు, అమలు తేదీ ప్రకటించకపోవడంపై మహిళలు ప్రశ్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలు అమల్లోకి వచ్చినప్పటికీ.. మహిళలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న నెలకు రూ.2,500 ఆర్థిక సాయం మాత్రం అమలు కాలేదని వారు చెబుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇంటి నిర్వహణ భారంగా మారుతున్న సమయంలో నెలకు రూ.2,500 అందితే కుటుంబానికి ఎంతో కొంత ఆసరాగా ఉంటుందని మహిళలు ఆశించారు.

వార్తా లోపలి పేజీలో

విద్యార్థుల సౌకర్యార్థం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులు

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని, ఆగస్టు 12, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును వినియోగంలోకి తీసుకొని, మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలిక ప్రాతిపదికన అక్కడ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. కళాశాల భవనం, తరగతి గదులు, ఖాళీగా ఉన్న మొదటి అంతస్తును పరిశీలించారు. మల్లేపల్లి డిగ్రీ కళాశాలకు దూరం ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు కళాశాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా మహిళా విద్యార్థులు రాకపోకల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిన విషయాన్ని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలికంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఖాళీగా ఉన్న మొదటి అంతస్తులో నిర్వహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తరగతుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను సమన్వయంతో కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్లో తాగునీటి సమస్య రావొద్దు

○నగర ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలి
○గౌతమ్‌నగర్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12(జనంసాక్షి) :
కరీంనగర్ నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత, శుద్ధి ప్రక్రియ, సరఫరా పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గౌతమ్‌నగర్‌లో ఉన్న మంచినీటి ఫిల్టర్ బెడ్‌ను

మిగతా 8లో

వెంగళ వెంకటేశం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 12 (జనంసాక్షి):
రగుడు శివారులో ఇటీవల హత్యకు గురైన వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకటేశం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. మృతుడి కుమార్తె ప్రసన్న పేరిట రూ.3 లక్షలు డిపాజిట్ చేసి, ఆమె చదువులకయ్యే ఖర్చును భరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఇంటి నిర్మాణానికి

మిగతా 8లో

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహానికి మంత్రి సీతక్కకు ఆహ్వానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి): జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సతీమణి తోట అర్చన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కుమార్తె వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేసి, వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఆహ్వాన పత్రికను సాదరంగా స్వీకరించిన మంత్రి సీతక్క తోట కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు ముందస్తుగా ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా తోట అర్చన, మంత్రి సీతక్క మధ్య భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది.

తలాబ్ తాండలో వైద్య శిబిరం

పెద్ద కొడప్గల్ ఆగస్టు 12 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని తలాబ్ తాండ గ్రామంలో మంగళవారం సర్పంచ్ జాదవ్ సుమిత్ర గణపతిరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు ప్రశాంత్ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విట్టబాయి, సావిత్రి, నస్రీన్, సునీత, వాలీబాయి, శోభ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమంపై కేంద్రమంత్రితో ఎంపీ అర్వింద్ భేటీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి): నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్‌ను న్యూఢిల్లీలో కలిశారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమం, సాధికారతపై చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. దివ్యాంగుల సమస్యలు, సంక్షేమ పథకాలు, సహాయక పరికరాల పంపిణీ, ప్రభుత్వ సేవలను సులభంగా అందించే అంశాలపై ఎంపీ వివరించారు. వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాల కోసం అంచనా శిబిరాలను విస్తరించాలని కోరారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంచడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో అందుబాటు సౌకర్యాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కేంద్ర పథకాలు అర్హులందరికీ చేరేలా పనిచేస్తున్నామని ఎంపీ తెలిపారు. సహకారానికి కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

బోర్లం గురుకుల కళాశాలలో కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన అధికారులు.
- విద్య, వసతుల నాణ్యతపై ఆరా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి): బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, జూనియర్ కళాశాల (బాలికలు)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందుతున్న విద్య, భోజనం, వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. తనిఖీలో భాగంగా విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్, ఎస్పీ భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలు, పరిశుభ్రతపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, వంటశాల, వంట సామగ్రి, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడిన వారు వారి చదువులు, విద్యా ప్రగతి, కళాశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. బోధనా విధానం, రికార్డులు, పరీక్షల ఫలితాలను పరిశీలించడంతో పాటు విద్యార్థినులు సాధించిన ట్రోఫీలను చూశారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ఉన్నత విద్యకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాల ఆవరణ, వసతి గృహాలు, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్

విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్యుత్ పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం, పోషకాహారం, మెరుగైన వసతులు కల్పించడం అధికారుల బాధ్యత అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, డీసీఓ, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, గిర్దావర్, జీపీఓ, పంచాయతీ కార్యదర్శి తదితర అధికారులు పాల్గొన్నారు.

కేసులకు భయపడేది లేదు.. పోరాటం ఆపేది లేదు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరవోయిన శ్రీనివాస్

సిరికొండ, ఆగస్టు 12 (జనం సాక్షి): ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తాము భయపడేది లేదని బీఆర్ఎస్ సిరికొండ మండల అధ్యక్షుడు నరవోయిన శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపిన తమపై కేసులు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని ఆయన ఆరోపించారు. సిరికొండలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఘటనపై స్పందించిన శ్రీనివాస్.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రజలకు, పోలీసులకు, ప్రజా వ్యవస్థకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం జరగకుండా శాంతియుతంగా నిరసన చేపట్టామని తెలిపారు. అలాంటి నిరసనపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు, ప్రజలకు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనూ ప్రతిపక్షాలు అప్పటి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు సైతం గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మలను దహనం చేసిన సందర్భాలు ఉన్నాయని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులపై ఇలాంటి కేసుల సంస్కృతిని ప్రోత్సహించలేదని శ్రీనివాస్ పేర్కొన్నారు. దిష్టిబొమ్మ దహనం వంటి రాజకీయ నిరసనలపై కేసులు

పెట్టడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం సరికాదన్నారు. ఈ విధమైన కేసుల సంస్కృతికి కాంగ్రెస్ ప్రభుత్వమే తెరతీసిందని, భవిష్యత్‌లో ఇదే పరిస్థితి కాంగ్రెస్ నాయకులకు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.తమ నిరసన సందర్భంగా ప్రభుత్వ ఆస్తులకు ఏదైనా నష్టం కలిగించినట్లు, పోలీసులకు ఆటంకం కలిగించినట్లు ఆధారాలు ఉంటే వాటిని ఫొటోలు, వీడియోల రూపంలో మీడియా ముందు ఉంచాలని పోలీసులను కోరారు. నిరసనలో పాల్గొన్న ఏ కానిస్టేబుల్‌గానీ, పోలీసు అధికారిగానీ ఇబ్బందులకు గురైనట్లు ఆధారాలు ఉంటే వాటిని కూడా బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేశారు.తాము ఎప్పటికీ శాంతియుత మార్గంలోనే నిరసనలు చేపడతామని, ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు. కేసులు, బెదిరింపులకు భయపడి ప్రజా సమస్యలపై వెనక్కి తగ్గేది లేదని, రానున్న రోజుల్లోనూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ధర్నాలు కొనసాగిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఎయిడ్స్‌పై రెండు నెలల పాటు అవగాహన కార్యక్రమం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (జనం సాక్షి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ఎయిడ్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు నెలల పాటు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భుజంగరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఎయిడ్స్‌పై ఐఐఈసీ (ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్స్) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజశ్రీతో కలిసి ఆవిష్కరించారు. అలాగే తమ ప్రమాదకర పరిస్థితిని తెలుసుకునే క్యూఆర్ కోడ్ (బ్రేక్ ఫ్రీ యాప్)ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణలో భాగంగా ఈ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం బుధవారం నుంచి రెండు నెలల పాటు జిల్లాలో కొనసాగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 200 కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు, 200 ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు యువతలో అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దేవి నాగేశ్వరి, టీబీ

నియంత్రణ అధికారి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ గన్‌పూర్ వెంకటేష్, డీపీఎం సుధాకర్, సీపీ మోహిజ్ అహ్మద్, సీఎస్ఓ నవీన్, స్నేహ సొసైటీ సిద్దయ్య, డీపీఓ విశాల, హెచ్ఈఓ గోవర్ధన్, నాగరాజు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థలైన స్నేహ సొసైటీ, వార్డు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, వైఆర్‌జీ సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం పెంపు అధ్యాపకులకు శిక్షణ తరగతులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి) ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులకు ఓరియంటేషన్ శిక్షణా తరగతులతో వృత్తి నైపుణ్యం పెరుగుతోందని, దీనివల్ల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు.బుధవారం అధ్యాపకుల కు రెండవ స్పెల్ లో కామర్స్, ఫిజిక్స్, హిస్టరీ, జువాలజి సబ్జెక్ట్ శిక్షణ ముగింపు సందర్భంగా సభకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్దిరాజు అధ్యక్షత వహించారు. ఇంటర్ విద్యా అధికారి నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్లకు జరుగుతున్న శిక్షణా తరగతులను తనిఖీ చేశారుం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సాంకేతికపరమైన పరిజ్ఞానంతో విద్యా బోధన చేసేందుకు శిక్షణ పొందడం, పేద విద్యార్థుల అభ్యున్నతికి నిదర్శమని అన్నారు. ప్రతి అధ్యాపకుడు విద్యార్థులను భావితరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి విద్యార్థి పైన వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ విద్యా బోధన చేయాలని ఆదేశించారు.పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ రెండు రోజుల ఓరియంటేషన్ తరగతులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ లో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ కామర్స్ అధ్యాపకులు నారాయణ, శ్రీనివాస్, ఫిజిక్స్ ఫణికుమర్, నాగేశ్వరయ్య, జ్వాలాజి సుభాష్, శ్రీనివాస్, హిస్టరీ రవి కుమార్, దేవన్న లు అధ్యాపకులకు శిక్షణ, బోధనా మెళకువలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బుద్ధిరాజ్, నిజామాబాద్ జిల్లా ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు చిన్నయ్య, అబ్జర్వర్ ధర్మపాల్,జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య తదిరులు పాల్గొన్నారు.

కొండాపూర్ చెరువు కట్టకు తక్షణ మరమ్మతులు చేయాలి

సిరికొండ, ఆగస్టు 12 (జనం సాక్షి): సిరికొండ మండలం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన కొండాపూర్ చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టి పటిష్టంగా నిర్మించాలని, చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురైన ప్రాంతాలను సమగ్రంగా సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలని కొండాపూర్ గ్రామ ప్రజలు అధికారులను కోరారు.ఈ మేరకు గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, వీడీసీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని కులాల పెద్దలు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు కలిసి మండల, జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. చెరువు కట్ట తెగిపోవడంతో గ్రామానికి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టి భవిష్యత్‌లో భారీ వర్షాలు, వరదల సమయంలో చెరువుకు మళ్లీ నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు కట్ట, కాలువలు, మత్తడి ప్రాంతాలను కూడా పరిశీలించి అవసరమైన చోట్ల రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురైనట్లు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా సమగ్ర సర్వే నిర్వహించి చెరువు విస్తీర్ణం, శిఖం భూముల హద్దులను నిర్ధారించాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్రమంగా ఆక్రమించిన వారిని గుర్తించాలని అన్నారు.శిఖం భూములను ఆక్రమించినట్లు తేలిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమణలను వెంటనే తొలగించి చెరువు భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో చెరువు భూములు మళ్లీ ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేసి, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. చెరువు పరిరక్షణతోనే రైతులకు సాగునీరు, గ్రామానికి భవిష్యత్‌లో నీటి భద్రత ఉంటుందని వారు పేర్కొన్నారు.ప్రజల విజ్ఞప్తిపై అధికారులు తక్షణమే స్పందించి చెరువు కట్ట మరమ్మతులు, శిఖం భూముల సర్వే, ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, శ్రీనివాస్, అబ్బాస్, జగన్ ఆకుల, సంతోష్, ముక్కెర రహీం, కళ్యాణ్ గౌడ్, చంద్రగౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

ఆర్మూర్,ఆగస్టు 12 (జనంసాక్షి):అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఆర్మూర్ జంబి హనుమాన్ ఆలయ ఇఓ కులచారి రఘునాథ్ అన్నారు. బుధవారం ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు నగేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో జంబి హనుమన్ ఆలయంలోని అయ్యప్ప దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ అన్నదాన వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు పుట్టి మురళి, కార్యదర్శి మీసాల రవి,కోశాధికారి గాజరెడ్డి నర్సారెడ్డి, సలహాదారులు ప్రభు దత్తు,జనార్ధన్ గౌడ్,ఖాందేశ్ శ్రీనివాస్,మీసాల రాజేశ్వర్,సిఎట్ అశోక్,స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు నర్మే నవీన్,శాల ప్రసాద్,భూపేందర్,బొగడ మీది సుమన్,జంబి హనుమాన్ ఆలయ డైరెక్టర్ నారాయణరెడ్డి,మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ ద్యాగ ఉదయ్, కౌటిక విజయ్,గోవింద్ పెట్ లింగారెడ్డి, నవీన్ రెడ్డి, మీసాల మహేష్ ,శేఖర్, గంగాధర్ గౌడ్, ఒడ్డెన్న, జన్నేపల్లి రంజిత్,శుభం,నవీన్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

ఆర్మూర్,ఆగస్టు12(జనంసాక్షి):ఆర్మూర్ పట్టణం లోని నలంద హై స్కూల్ లో జరిగిన ఆర్మూర్ మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సమావేశంలో అధ్యక్షుడిగా విద్య హై స్కూల్ అధినేత, రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ మాజీ అధ్యక్షుడు విద్య ప్రవీణ్ పవార్,సెక్రటరీగా నలంద హై స్కూల్ చైర్మన్ నలంద ప్రసాద్,కోశాధికారిగా స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ స్కాలర్స్ వేణుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీభాషిత పొలపల్లి సుందర్,ట్రస్మా రాష్ట్ర బాధ్యులు కాంతి గంగారెడ్డి,మానస గణేష్ లు తెలిపారు.నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు విద్య ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల విద్యాభివృద్ధికి,అసోసియేషన్ బలోపేతానికి తోడ్పాటు అందిస్తూ ఆర్మూర్ మండలాన్ని విద్యాధికారుల సహకారంతో తెలంగాణా లోనే ఒక ఉత్తమ ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చడానికి,విద్యార్థులకు సంస్కారమైన,నాణ్యమైన విద్యను అందించే విధంగా పాటుపడతామని తెలిపారు.ఈ సమావేశంలో నలంద సాగర్,విద్య గోపి కృష్ణ,జెంటిల్ కిడ్స్ ప్రకాష్,కాంతి శశాంక్,సెయింట్ పాల్ బబ్లూ,శ్రీమోడల్ మల్లేష్ గౌడ్, సిద్ధార్థ గంగారెడ్డి,మల్లయ్య,ప్రజ్ఞ వంశీ తదితరులు పాల్గొన్నారు.

వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ఏర్పాటు

కమ్మర్పల్లి ఆగస్టు 12(జనంసాక్షి) కమ్మర్పల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏర్పాటు బుధవారం రోజున హాస కొత్తూరు శుక్రవారం దేవి ఆలయం వద్ద నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని అధ్యక్షులు వంగరి రవీందర్ తెలిపారు.గౌరవ అధ్యక్షులు లుక్క గంగాధర్, ఉపాధ్యక్షులు సారా ప్రవీణ్,గడ్డం పవన్,ప్రధాన కార్యదర్శి క్యాతం సంపత్,కోశాధికారి పోడేటి నర్సయ్య,సహాయ కార్యదర్శి పోడేటి శ్రీకాంత్,ప్రచార కార్యదర్శి అమీర్,ఈసీ నెంబర్స్ గా ఈగ శ్రీకాంత్,మామిడి అన్వేష్ సలహాదారులు పోతుగంటి శ్రీకాంత్, అమంద్ మహేష్ నియమకమయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.మరియు ప్రతి ఫోటోగ్రాఫర్ మండల అసోసియేషన్లో సభ్యత్వం తీసుకొని జిల్లా రాష్ట్ర సభ్యత్వం కలిగి ఉండాలని తద్వారానే ఫోటోగ్రాఫర్ కు రాష్ట్ర ఫోటోగ్రఫీ సంక్షేమ పథకాలు కుటుంబ భరోసా లాంటి పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు వినాయక్,అజయ్,ఉబెదు, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా నగరంలో జాతీయ పతాకాల పంపిణీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 జనం సాక్షి :దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకాలను తమ ఇంటిపై ఆవిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గాంధీ చౌక్ లో బుధవారం త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత స్వాతంత్రానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాతీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ 2022లో హారిక తిరంగా ప్రారంభించారన్నారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి ప్రజల్లో దేశభక్తి జాతీయ జెండాపై వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం దీని ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. 2022 ఆగస్టు 3న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీలో ఎర్రకోట నుంచి ఇండియా గేట్ వరకు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ని నిర్వహించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, ఎర్రం సుధీర్, బంటు రాము, బంటు ప్రీతి, శ్యామల, మల్కాయి మహేందర్, సునీత రాజు, బొబ్బిలి సువర్ణ వేణు, వైష్ణవి సుధా, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, జ్యోతి మురళి, మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)కామారెడ్డి పట్టణ ప్రజల రాకపోకలకు కీలకమైన సిరిసిల్ల రోడ్డు నుంచి నేషనల్ హైవే-44కు వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్య ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారిని అత్యవసరంగా మరమ్మతు చేయాలని నిర్ణయించి, నేషనల్ హైవే-44 అధికారులతో మాట్లాడి అవసరమైన నిధులు కేటాయించి పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.షబ్బీర్ అలీ గారి ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులను ప్రారంభించారు. కేవలం రెండు రోజుల్లోనే పనులను పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ప్రజల సమస్యను తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కారం చూపించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "సమస్యను చెప్పగానే స్పందించి.. రెండు రోజుల్లోనే పరిష్కారం చూపించారు" అంటూ షబ్బీర్ అలీ గారికి స్థానికులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి

చిగురుమామిడి ఆగస్టు 12(జనంసాక్షి):మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ అధ్యక్షతన ఎల్-నినో అత్యవసర పంట ప్రణాళికపై రైతులకు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సభకు గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పున్నంచందర్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ (కంటింజెన్సీ)పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. వరి పంటకు చివరి వరకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని,అయితే తక్కువ వర్షపాతం కారణంగా చివరి దశలో నీరు అందే అవకాశం తక్కువగా ఉందని పేర్కొన్నారు.కావున రైతులు తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలైన మక్కజొన్న, వేరుశనగ, పప్పు దినుసులు సాగు చేసి లబ్ధి పొందాలని సూచించారు.అనంతరం ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగుకు

అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు వివరించి,ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మక్కావేరుశనగ సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుండి డ్రిప్,స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అమృత వర్షిణి,వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య,వార్డు సభ్యులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాత మార్కెట్ స్థలంలో మార్కెట్ ను నిర్వహించాలి

హుజురాబాద్, ఆగస్టు 12 (జనం సాక్షి) :పాత మార్కెట్ స్థలంలోని మార్కెట్ ను నిర్వహించాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ పట్టణంలోని పాత మార్కెట్ వ్యాపారస్తులు బంద్ నిర్వహించారు. 27వ వార్డ్ కౌన్సిలర్ కోయల్ కార్ భారతి ఆధ్వర్యంలో వ్యాపారస్తులంతా పట్టణంలో ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లమీద బజారు బతుకులు బేజారు మన మార్కెట్ మనకే కావాలి అంటూ నినాదాలు చేశారు. ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కమిషనర్ బి కిషన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం 1.26 కోట్ల రూపాయలతో రైతుబజార్ నిర్మించింది అని అది మూడేళ్లుగా నిరుపయోగంగా ఉందన్నారు. మార్కెట్ను పాత ప్రదేశంలో నడపకపోవడం వల్ల ఈ ప్రాంతంలో మార్కెట్ పై ఆధారపడి వ్యాపారం చేసుకునే దుకాణాలన్నీ నష్టపోయాయని వ్యాపారాలు జరగక ఈ ప్రాంత వ్యాపారస్తులు తీవ్ర కష్టాల్లో ఉన్నారని అన్నారు. కేవలం కొంతమంది మారు బేరం చేసే వ్యాపారుల ప్రయోజనం కోసమే మార్కెట్ను మున్సిపల్

ప్రాంతంలో నడుపుతున్నారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం పాత మార్కెట్ స్థలంలోకి మార్కెట్ను తీసుకొని రావాలని అన్నారు. ప్రజల కోరిక మేరకు 30 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి తీర్మానం చేసినప్పటికీ మార్కెట్ ను పాత స్థలంలో ఎందుకు నిర్వహించలేకపోతున్నారని వారన్నారు. తాము పెట్టుబడి పెట్టి వ్యాపారాలు నడవక తీవ్ర అప్పుల్లో ఉన్నామని, ప్రతాప్ వాడ రజక వాడ పోచమ్మ వాడ యాదవ వీధి కుమ్మరివాడ తదితర ప్రాంతాల ప్రజలకు పాత మార్కెట్ స్థలంలో నిర్వహించడం వల్ల ప్రయోజనం కలుగుతుందని దూర భారం ఉండదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాత మార్కెట్ ఉన్న స్థలంలోనే మార్కెట్ను నిర్వహించాలని, వ్యాపారులకు సైతం సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోయల్ కార్ బాలాజీ, మాజీ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోయల్ కార్ సమన్, మార్కండేయ క్యాస రమేష్, బల్లు పున్నశీ చందర్, భాస్కర్ కొమురవెల్లి సంతోష్ ఇసాక్, రాజు అశోక్, ప్రకాష్, సంపత్, అనిల్, తిరుపతి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నాల గ్రామంలో హర్ ఘర్ జల్ తాగునీటి సరఫరాపై క్షేత్రస్థాయి పరిశీలన

మంథని, ఆగస్టు 12, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూస్ ఏఈ కీర్తన హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థ, పైప్‌లైన్ నిర్వహణ, నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించడంతో పాటు వివిధ వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఏఈ కీర్తన సూచించారు. ఈ

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, గ్రామ వార్డు సభ్యులు, ముసుకుల కృష్ణవేణి చంద్రు పద్మ కావాటి రజిత గ్రామ కార్యదర్శి కేశెట్టి మధుకర్, సైట్ ఇంజనీర్ శ్రీ లక్ష్మణ్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బోధన్ మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ కార్మికుడి మృతి

బోధన్, ఆగస్టు 12 (జనంసాక్షి) : బోధన్ పట్టణంలో మునిసిపాలిటీలో అవుట్ సోర్సింగ్ విభాగంలో పనిచేసే శివలింగం అనే కార్మికుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అయితే కార్మికులు మృతి చెందిన కార్మికుడి అంత్య క్రియల కోసం ఇవ్వాల్సిన డబ్బుల గురించి అడుగగా మునిసిపల్ అధికారులు ఇవ్వమని చెప్పడంతో కార్మికులు యూనియన్ నాయకులకు చెప్పడంతో యూనియన్ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడగా అందుకు కమీషనర్ జాదవ్ కృష్ణ స్పందించి మున్సిపల్ అధికారులతో డబ్బులు ఇచ్చి పంపిస్తున్నామని చెప్పారు. కానీ రాకపోవడంతో మళ్లీ ఫోన్ చేయగా మున్సిపల్ అధికారులు ఆర్డీవో

వద్దకు వెళ్లి చెపుతున్నారని అందువల్ల మేము డబ్బులు ఇవ్వమని చెప్పడం జరిగిందని కార్మికులు కమిషనర్ తీరుపై తీవ్ర అగ్రహారం ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో అంత్యక్రియల ఏర్పాట్లను ఆపివేసి చనిపోయిన కార్మికుడి శవాన్ని తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళుదామని సంసిద్ధం అవుతున్న తరుణంలో మున్సిపల్ అధికారులు వచ్చి డబ్బులను ఇవ్వడంతో కార్మికులు సాధించారు. చనిపోయిన కార్మికుడి భార్యకు పని ఇస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్చనిపోయిన మున్సిపల్ కార్మికుడి భార్యకు ఉద్యోగం ఇస్తానని మున్సిపల్ కమిషనర్ మాట ఇవ్వడం జరిగిందని కార్మిక నాయకులు స్పష్టం చేశారు. ఈ విషయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ జోక్యం చేసుకొని కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన భార్యకు ఉపాధి కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జే. శంకర్ గౌడ్. టియుసిఐ బోధన్ పట్టణ మున్సిపల్ కార్మిక నాయకులు బి. పర్వయ్య, గంగామణి, పోశెట్టి, గంగాధర్, భూమయ్య, రాణి, లావణ్య, లక్ష్మి, మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

కల్వచర్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

రామగిరి, ఆగస్టు 12 (జనం సాక్షి): రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని పోచమ్మ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని డాక్టర్ నామని సునీత, డాక్టర్ నామని సత్యనారాయణ దంపతులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలతో కలిసి పనిచేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారి సేవాభావాన్ని అభినందిస్తూ కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి దంపతులు మరియు గ్రామ ప్రజలు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం డి మంజూరు,కొంక పోచయ్య,బొంకురి పోచం,రేండ్ల కుమారస్వామి,మల్యాల మోహన్, నూనే సారయ్య,జపతి శేఖర్, ఐట్ల రాజేశం,వేముల వెంకటేశ్వర్లు,రౌతు శివ పటేల్, మెండ రాజమౌళి, ఇరుగురాల సంతోష్, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నార

కరీంనగర్ బీజేపీ సెంట్రల్ జోన్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12 (జనంసాక్షి) : భారత్ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో బిజెపి హర్ ఘర్ తిరంగా అభియాన్ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నగరంలోని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. కరీంనగర్ లోని టవర్ సర్కిల్లో ఏర్పాటుచేసిన తిరంగా ర్యాలీలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను చేతబూని, భారత్ మాతా కీ జై, వందేమాతరం అని నినాదాలు చేస్తూ, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జాతీయగీతం జనగణమనను ఆలపించారు. జాతీయ సమైక్యతను, అఖండ భారత స్ఫూర్తిని చాటిచెప్పేలా జరిగిన ఈ తిరంగా ర్యాలీ నగరంలో జరిగిన 80వ స్వాతంత్ర్య

దినోత్సవ వేడుకలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ అధ్యక్షులు తణుకు సాయి కృష్ణ, కార్పొరేటర్లు వంగల పవన్, మాసం గణేష్, తాటి ప్రభావతి, గొట్టిముక్కుల ఉమారాణి వెంకటరమణ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, దేవసాని సరస్వతి సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, కో ఆప్షన్ సభ్యులు కన్నె కృష్ణ, బల్బీర్ సింగ్, పార్టీ నాయకులు, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

సమస్యలను జిల్లా కలెక్టర్ కు వివరించిన ఎడపల్లి సర్పంచ్

ఎడపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి) : ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల తనిఖీకి బుధవారం వచ్చిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ పలు సమస్యలను విన్నవించారు. ఈ మేరకు కేజీబీవీలో విద్యార్థులకు బెడ్స్ లేవని, హిందీ టీచర్ లేరన్నారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో పిఈటి లేరని ఆ స్థానంను భర్తీ చేయాలని, శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రంను తాత్కలికంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ కి మార్చాలని జిల్లా కలెక్టర్ కు వివరించారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా కలెక్టర్ ను కలసిన వారిలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, కంజరి ప్రదీప్ కుమార్, ద్యాకం సాయరెడ్డి, రాఘవేందర్, మార సాయిలు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఘనంగా సన్మానించారు.

బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు12(జనంసాక్షి)కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహిస్తున్న అధ్యాపకుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి, బోధనకు సంబంధించిన అంశాలపై అధ్యాపకులతో మాట్లాడారు. అనంతరం కళాశాలలోని డిజిటల్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందుతున్న బోధనా విధానాలను పరిశీలించారు.విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీకళాశాల విద్యార్థులకు కలెక్టర్ ఉచిత నోట్‌బుక్స్‌ను అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల అవసరాలు, కళాశాలలోని వసతులపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర స్థాయి ర్యాంకర్లకు అభినందనలురాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సాయి వర్షిణి, నిదా తహిరీన్‌లను కలెక్టర్ ప్రత్యేకంగా

అభినందించారు. వారి విజయానికి కృషి చేసిన అధ్యాపకులను ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు.ఆధునిక బోధనపై ప్రత్యేక దృష్టినూతన బోధనా పద్ధతులను అవలంబించడంతో పాటు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అందించాలని తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహిస్తూ, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వాహనాల తనిఖీ ఆ ఐదు వాహనాలు సీజ్

ఆర్మూర్,ఆగస్టు12 (జనంసాక్షి): ఆర్మూర్ పట్టణ పరిధిలో మోటార్ వెహికల్ అధికారి రాహుల్ కుమార్ బుధవారం వాహనాలు తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా అధిక లోడుతో ఉన్న వాహనాలకు,లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న ఐదు వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు పరిమితికి మించి రవాణా చేయకూడదన్నారు.అలాగే అధిక వేగం పనికిరాదన్నారు.తనిఖీ సమయాల్లో వాహన చోదకులు లైసెన్స్ లు, పత్రాలు అధికారులకు చూపించాలన్నారు.

పలు అభివృద్ధి పనులపై కలెక్టర్ కి

వినతి

రామగిరి జనం సాక్షి 12:రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కోరారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు కలిసి పలు వినతిపత్రాలు అందించారు. రత్నాపూర్ టు రామగిరిఖిల్లా వరకు రోడ్డు వేయాలని మంత్రి శ్రీధర్ బాబు ను కోరగా నిధులు మంజూరు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ముందుగా గ్రామంలో రోడ్డు వెడల్పు చేసి తీర్మాణం తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. లక్ష్మీనగర్ ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజిలకు రూ.కోటి కేటాయించిన పనులను త్వరగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని కలెక్టర్ అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు కూడా నిధుల మంజూరు కు కూడా హామీ ఇచ్చారు

ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్ షిప్ లో విజేత రిశ్వితకు ఘన సన్మానం

భిక్కనూరు ఆగస్టు 12 (జనం సాక్షి): భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన చిన్నారి సుంచనకోట రిశ్విత ఇటీవల ఇటలీలో జరిగిన ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్ షిప్ లో రజత పథకం సాధించి భారతదేశానికి,తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన రిశ్వితను వారి తల్లిదండ్రుల సమక్షంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన కార్యాలయంలో రిశ్వితను ఘనంగా సన్మానించారు, అనంతరం మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకుని రజత పథకం సాధించడం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశకీర్తిని మరింత ఇనుమడింపజేయాలని,ఆమె కృషి పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తాయని మంత్రి ఈసందర్భంగా అన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జీవిత ఆశయాల లక్ష్యాల పై నాటక ప్రదర్శ

రామగిరి, ఆగస్టు 12 (జనం సాక్షి): సింగరేణి సంస్థ ఆర్జీ త్రీ, ఎ.పి.ఎ ఏరియా ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ వారిచే సెంటినరీ కాలనీ, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు ఆగస్టు 13 గురువారం సాయంత్రం 6 గంటల నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జీవిత ఆశయాల లక్ష్యాల పై సంఘం శరణం గచ్చామి నాటక ప్రదర్శన నిర్వహించబడునని, కావున అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, కాలనీ వాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై ఈ నాటక ప్రదర్శన వీక్షించగలరని రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం కోరారు.

మల్యాల మండలలో హర్ ఘర్ తిరంగా యాత్ర బైక్ ర్యాలీ

మల్యాల ఆగస్టు 12 (జనం సాక్షి)దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం,బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలొ భాగంగా సోమవారం మల్యాల మండలంలో 'హర్ ఘర్ తిరంగా' పాదయాత్ర బ్లాక్ చౌరస్తా వద్ద ప్రారంభమై అంగడి బజార్ వరకు కొనసాగింది పార్టీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు జాతీయ జెండాను చేతుల్లో పట్టుకుని ర్యాలీ మార్గమంతా 'భారత్ మాతా కి జై','వందేమాతరం', 'జై హింద్' దేశభక్తి నినాదాలు చేశారు,అనంతరం బ్లాక్ చౌరస్తా నుండి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దిగువ కొండగట్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిథి బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడు శ్రీ సాయిని మల్లేశం పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాట్లాడుతూమన జెండా మన గౌరవం. ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేసి,ప్రతి హృదయంలో దేశభక్తి భావనను పెంపొందించడమే ఈ 'హర్ ఘర్ తిరంగా' యాత్ర ముఖ్య ఉద్దేశం."అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి.లక్ష్మీనారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు బి.వేణు,మండల జి మల్లేశం,బి.వెంకటస్వామి యాదవ్,జి.శ్రీనివాస్,మరి మహేష్ రెడ్డి (పవన్ హాస్పిటల్),సర్పంచులు బోట్ల జయ,నాయకులు బోట్ల ప్రసాద్ సంకుర్తి తిరుపతి,గడ్డం నడి మల్లేశం,చీకట్లో లత,వక్కలభరణ మౌర్య,ప్రధాన కార్యదర్శులు పొన్నం సాయికుమార్,పిల్లి రాజశేఖర్,బీజవై మండల అధ్యక్షుడు గౌతమ్,కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు సామ మైపాల్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పరమేష్,ఉప సర్పంచులు మల్లేశం యాదవ్, వినోద్,శంకర్,బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంజన్న హుండీ ఆదాయం 1 కోటి 62 లక్షలు

మల్యాల ఆగస్టు 12 (జనం సాక్షి)తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను అధికారుల సమక్షంలో 12వ తేదీ బుధవారం వారం రోజునశ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు 13 హుండీలు 80 రోజులవి విప్పి లెక్కించగా 1,62,16,621రూ నగదు,విదేశీ కలిసి నోట్లు 133,మిశ్రమ బంగారం,మిశ్రమ వెండి బ్యాగులో వేసి సీల్ చేసి తిరిగి ఉండిలో వేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపులో దొంగ నోట్ల కలకలంబుధవారం జరిగిన హుండీ లెక్కింపులో దొంగ నోట్లు రావడం సంచలనంగా మారింది ఎవరో భక్తుడు కావాలని దొంగ నోట్లు వేసినట్లుగా అనుమానిస్తున్నారు ఒకటో రెండో నోట్లో అయితే పొరపాటు జరిగి ఉండొచ్చని కానీ 500 నోట్లు 5 బెండల్స్ సుమారుగా 2 లక్షల 50 వేల రూపాయలు అధికారులు గుర్తించారు,వాటిని పక్కన పెట్టి లెక్కింపు పూర్తి చేశారు.ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని ఆలయ ఈవో తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ ఈవో ఎస్.అంజనారెడ్డి, డివిజనల్ ఇన్స్పెక్టర్ దేవాదాయ శాఖ రాజమొగిలి, ఏఈఓ హరినాథ్ ఆలయ ప్రధాన అర్చకులు కపిందర్, ఉప చిరంజీవి స్వామి,స్థాన రఘు,ఆలయ పరిశీలకులు అశోక్,శ్రీనివాస్,ధర్మేందర్ ఏఎస్ఐ శ్రీనివాస్ హోంగార్డ్స్ పోలీస్ మహిళా కానిస్టేబుల్,లలిత సేవా ట్రస్ట్ సభ్యులు బ్యాంకు ఉద్యోగులు ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

రాజారాంపల్లిలో ఇంటింటికీ సుమారు 1,500 మొక్కల పంపిణీ

ఎండపల్లి: జగిత్యాల జిల్లా జనం సాక్షి : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో 1,500 మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు.గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంగ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను అందజేస్తూ వాటిని సంరక్షించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెరుగు జానీ, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి దాసరి మల్లేశం, గ్రామ కరోబారి బొంగాని హరీష్, మహిళలు, యువకులు, కుల సంఘాల పెద్దలు, రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పత్రికా మిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నిర్వాహకులు కోరారు.

ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్ 'ఇంటెన్సిఫైడ్ జుజ క్యాంపెయిన్' అవగాహన ర్యాలీలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎయిడ్స్పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ర్యాలీ నిర్వహించారు. దీవ అనే నినాదంతో ప్రజలకు చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్పై అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒఒఒతో జీవిస్తున్న వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారికి సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం అభినందనీయమని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకట్, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రదీప్ కుమార్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్, జిల్లా కోఆర్డినేటర్ సుధాకర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సంబంధిత శాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటిని ఒడిసిపట్టి సూపర్ ఎల్‌నినోను ఎదుర్కోవాలి

నిజాంసాగర్,ఆగస్టు 12(:జనంసాక్షి) జుక్కల్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్‌తో పాటు నిజాంసాగర్, మొహమ్మద్‌నగర్ మండలాల పంచాయతీ కార్యదర్శులతో జిల్లా పరిషత్ సీఈఓ చందర్ నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్షించారు.ఫార్మ్‌పాండ్లు, నీటి పునఃభరణ నిర్మాణాలు, ఇంకుడు గుంతల పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై కూడా పలు కీలక సూచనలు చేశారు.సమావేశంలో ఎంపీడీవో శివకుమార్, ఎంపీవో అనిత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఏ.ఈ

సదాశివనగర్ ఆగస్టు12, (జనంసాక్షి) సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను హౌసింగ్ ఏ.ఈ సుచిత్ర పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గైని రాజయ్య, కారోబార్ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నీట్ జేఈఈలకు బీసీ విద్యార్థులకు ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)ఇంటర్ పూర్తి చేసిన బీసీ విద్యార్థులు జాతీయ స్థాయి వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లాంగ్‌టర్మ్ రెసిడెన్షియల్ శిక్షణ అందించనున్నట్లు బీసీ గురుకులాల ఉమ్మడి కామారెడ్డి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సి. రాధికా తెలిపారు.నీట్-యూజీ, జేఈఈ-2027 పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ శిక్షణ అందించనున్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులై, నీట్, జేఈఈ-2026లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అర్హులు. మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా ప్రవేశాలు కల్పించనుండగా, దరఖాస్తుల సంఖ్యను బట్టి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది.గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2 లక్షలకు మించకూడదు. రాష్ట్రవ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్‌లో 50, జేఈఈలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి.బాలికలకు నాగోల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో, బాలురకు అబ్దుల్లాపూర్‌మెట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో శిక్షణ అందించనున్నారు. నిపుణులైన అధ్యాపకులతో బోధనతో పాటు ఉచిత వసతి, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు.దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 9న ప్రారంభమై 16వ తేదీ వరకు కొనసాగుతుంది.

అర్హులైన విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సి. రాధికా సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని నీట్, జేఈఈలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

ఎరువుల యాప్‌పై రైతులకు అవగాహన

సదాశివనగర్ ఆగస్టు12 (జనంసాక్షి): సదాశివనగర్ మండలంలోని తిమ్మాజీవాడి గ్రామంలో రైతులకు ఎరతూంపల్లి రహదారికి మరమ్మతులువుల యాప్ వినియోగంపై మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల బుకింగ్ విధానం, యాప్ ద్వారా ఎరువులను సులభంగా బుక్ చేసుకునే విధానాన్ని వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు.అదేవిధంగా ఆయిల్‌పామ్ సాగు ప్రాధాన్యత, ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించి, సాగును

ప్రోత్సహించాలని సూచించారు.జలసిరి కార్యక్రమం కింద చేపట్టే ఫార్మ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు), వాటి నిర్మాణం, వినియోగం, రైతులకు కలిగే ప్రయోజనాల గురించి కూడా అవగాహన కల్పించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడం ద్వారా సాగునీటి సమస్యలను కొంతవరకు అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని సాయిలు, ఉపసర్పంచ్ రవీందర్ రావు, ఏం సి డైరెక్టర్ జె.అశోక్, ఏ.ఈ.ఓ సురేందర్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు

తూంపల్లి రహదారికి మరమ్మతులు

సిరికొండ, ఆగస్టు 12 (జనం సాక్షి): సిరికొండ మండలం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండాపూర్ చెరువు తెగిపోవడంతో తూంపల్లి--కొండాపూర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారి కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తూంపల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాలతో మరుసటి రోజే

అధికారులు పనులు ప్రారంభించి రహదారికి మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన పైపులు ఏర్పాటు చేసి కల్వర్టు నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీంతో తూంపల్లి గ్రామానికి రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి.ప్రజా సమస్యపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సహకరించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెలుమల భాస్కర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ తూంపల్లి మహేందర్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జింక రాజేందర్, ఉపసర్పంచ్ అయినాల శ్రీకాంత్, వార్డు సభ్యులు గోవర్ధన్, రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు హరీష్ గౌడ్, తెడ్ల లక్ష్మణ్, లక్ష్మణ్ గౌడ్, బుచ్చన్న, మహేందర్, గంగ సాయిలు, ప్రవీణ్, బాలరాజ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాల్కొండ మండలం ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ ఆగస్టు12, (జనంసాక్షి) ప్రింట్ మీడియా బాల్కొండ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తొగటి మురళీమోహన్, ప్రధాన కార్యదర్శిగా రాజుల రామనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నార్ల రాజు,ఉప అధ్యక్షులుగా కల్లెం భోజన్న, కోశాధికారిగా షేక్ షాదుల్లా, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుందని కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు బ్రహ్మ రౌతు నర్సింగరావు, కటకం శంకర్, వెంకటేష్, షేక్ యూసుఫ్, భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

కరీంనగర్లో తాగునీటి సమస్య రావొద్దు

కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ షర్మిల, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ఫిల్టర్ బెడ్ పనితీరును పరిశీలించారు. నీటిని శుద్ధి చేసి మంచినీటిగా మార్చే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తాగునీటి సరఫరాపై ఆరా..

ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలో ప్రస్తుతం తాగునీటి సరఫరా పరిస్థితి, నీటి లభ్యత, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు. ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎల్ఎండీ రిజర్వాయర్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున నగరానికి రోజుకు సుమారు 50 ఎంఎల్డీ నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు పూర్తిస్థాయిలో ఉంటే రోజుకు సుమారు 75 ఎంఎల్డీ నీటిని సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఫిల్టర్ బెడ్ల నుంచి నిరంతర సరఫరా..

మున్సిపల్ ఫిల్టర్ బెడ్తో పాటు మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ నుంచి మంచినీటిని శుద్ధి చేసి నగరానికి సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. నీటి శుద్ధి ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఫిల్టర్ బెడ్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని ప్రాంతాలకు సమర్థవంతంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. “నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. సరఫరాలో ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ లచ్చిరెడ్డితో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసిల్దార్ కి ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం

కథలాపూర్ ఆగస్టు 12 (జనం సాక్షి)

కథలాపూర్ మండలంలోని యు.ఎస్.పి.సి నాలుగు దశల పోరాటాల పిలుపు మేరకు రెండవ దశ పోరాటంలో భాగంగా బుధవారం రోజు భోజన విరామ సమయంలో జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండల కేంద్రం లో తహసీల్దార్ కి విద్య, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై మెమోరాండం సమర్పినీచిన యు ఎస్ పి సి. కథలాపూర్ మండల స్టీరింగ్ కమిటీ నాయకులు మరియు ఉపాధ్యాయులు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎండి ఖాలిద్ పాషా,పి. శశిధర్, పి.రాజేందర్ , ఎం.రాజశేఖర్, ఏదుకొండలు,గుండెల రాజేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వెంగళ వెంకటేశం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

కూడా సహకరిస్తానని పేర్కొన్నారు. వెంకటేశంను హత్య చేసి, నేరాన్ని ఇతరులపైకి నెట్టేందుకు ప్రయత్నించిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని కేటీఆర్ అన్నారు. చిల్లర రాజకీయాల కారణంగా ఓ కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం, రాజకీయంగా బద్నాం చేసేందుకు ఈ హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు.రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏళ్లుగా ఉన్నప్పటికీ ఇలాంటి ఘటనను చూడలేదని కేటీఆర్ పేర్కొన్నారు. సామాన్య ప్రజలను రాజకీయాలకు సమిధులుగా, బలి పశువులుగా మార్చడం వల్ల కాంగ్రెస్ పార్టీకి వచ్చే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.వెంకటేశం హత్య కేసులో కేవలం చోటామోటా నాయకులను మాత్రమే అరెస్టు చేశారని కేటీఆర్ అన్నారు. హత్య వెనుక ఎంతటి పెద్దవారు ఉన్నా వారిని గుర్తించి అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు వారికి పూర్తి స్థాయిలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కేటీఆర్ వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, బీ,ఆర్,ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మంచె శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్ ఎలుక వెంకన్న, బింగి ఇజ్జగిరి, కుంబాల మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

మహాలక్ష్మి రూ.2,500 హామీ ఏమైంది?

ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటుతున్నా మహాలక్ష్మి పథకంలోని రూ.2,500 ఆర్థిక సాయం ఎప్పటి నుంచి అమలు చేస్తారనే దానిపై స్పష్టత లేకపోవడం మహిళల్లో నిరాశకు కారణమవుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నమ్మి ఓటు వేశామని, అధికారంలోకి వచ్చిన వెంటనే పథకం అమలవుతుందని భావించామని పలువురు మహిళలు చెబుతున్నారు.

“ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నమ్మాం. నెలకు రూ.2,500 వస్తే ఇంటి ఖర్చులకు కొంతైనా ఉపయోగపడుతుందని ఆశించాం. ఇంతకాలం గడిచినా ఆ డబ్బు ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు” అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మళ్లీ దరఖాస్తులు ఎందుకు?

ప్రస్తుతం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు, పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుండటంపై కూడా ప్రజలు, మహిళలు ప్రశ్నలు సంధిస్తున్నారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలోనే తమ వివరాలతో దరఖాస్తులు నింపి ఇచ్చామని, ఇప్పుడు మళ్లీ దరఖాస్తులు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు.

ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల పరిస్థితి ఏమిటో, వాటిని ప్రభుత్వం పరిశీలించిందా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే ఆధార్, కుటుంబ వివరాలు, ఆదాయానికి సంబంధించిన సమాచారం ప్రభుత్వానికి అందించినప్పుడు తిరిగి దరఖాస్తుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎందుకని అంటున్నారు.

“ప్రజాపాలనలో దరఖాస్తులు ఇచ్చాం.. మా వివరాలు ప్రభుత్వం వద్దే ఉన్నాయి. మళ్లీ దరఖాస్తులు ఎందుకు? పాత దరఖాస్తుల పరిస్థితి ఏంటి?” అని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాలో వేలాది బీడీ కార్మికులు

నిజామాబాద్ జిల్లాలో వేలాది కుటుంబాలు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలే ఇంటి పనులతో పాటు గంటల తరబడి బీడీలు చుడుతూ వచ్చే స్వల్ప ఆదాయంతో కుటుంబాలను పోషిస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇంటి అవసరాల మధ్య బీడీ కార్మికుల జీవనం భారంగా మారుతోంది.

ఏళ్ల తరబడి బీడీలు చుట్టిన కార్మికులకు వయసు పైబడిన తర్వాత పెన్షన్ ఎంతో ముఖ్యమైన ఆర్థిక ఆసరాగా ఉంటుందని కార్మికులు చెబుతున్నారు. గత ప్రభుత్వం బీడీ కార్మికుల పెన్షన్ను అమలు చేస్తూ 2014ను కటాఫ్ డేట్గా నిర్ణయించింది. దీంతో ఆ తర్వాత బీడీ పరిశ్రమలో కొనసాగి అర్హత పొందిన అనేక మంది కార్మికులు పెన్షన్కు దూరమయ్యారని వారు చెబుతున్నారు.

కటాఫ్ డేట్తో పెన్షన్కు దూరం

2014 తర్వాత బీడీ కార్మికులుగా పనిచేసి వయసు పైబడిన వారు, ప్రస్తుతం పని చేసే సామర్థ్యం తగ్గిన వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మికులు చెబుతున్నారు. ఏళ్ల తరబడి బీడీలు చుట్టి కుటుంబాలను పోషించిన తమకు వృద్ధాప్యంలో ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్ ఎంతో అవసరమని అంటున్నారు.

“ఏళ్ల తరబడి బీడీలు చుట్టాం. వయసు మీదపడిన తర్వాత పెన్షన్ వస్తే ఎంతో కొంత ఆసరాగా ఉంటుందని ఆశించాం. కానీ కటాఫ్ డేట్ కారణంగా పెన్షన్ రావడం లేదు. అర్హత ఉన్న వారందరినీ పరిగణనలోకి తీసుకోవాలి” అని బీడీ కార్మికులు కోరుతున్నారు.

గత ప్రభుత్వ పథకాన్ని విస్మరించొద్దు

గత ప్రభుత్వం అందించిన బీడీ కార్మికుల పెన్షన్ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం విస్మరించకుండా కొనసాగించాలని కార్మికులు కోరుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చేయూత పెన్షన్ దరఖాస్తులతో పాటు అర్హులైన బీడీ కార్మికుల పెన్షన్ దరఖాస్తులను కూడా స్వీకరించి పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. 2014 కటాఫ్ డేట్ను పునఃపరిశీలించి, ప్రస్తుతం అర్హత ఉన్న ప్రతి బీడీ కార్మికురాలిని పరిగణనలోకి తీసుకుని పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నారు. బీడీ కార్మికుల శ్రమను గుర్తించి వృద్ధాప్యంలో వారికి ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మహాలక్ష్మి లేదు.. బీడీ పెన్షన్ లేదు.. ఇల్లు ఎట్లా గడవాలి?

ఒకవైపు ఎన్నికల సమయంలో మహిళలకు హామీ ఇచ్చిన నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందడం లేదని, మరోవైపు బీడీ కార్మికుల పెన్షన్ కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నా కటాఫ్ డేట్ సమస్య పరిష్కారం కావడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

“అటు మహాలక్ష్మి పథకం డబ్బులు రావడం లేదు.. ఇటు బీడీ పెన్షన్ కూడా అందడం లేదు. బీడీలు చుట్టి వచ్చే డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. నిత్యావసరాల ధరలు పెరిగాయి. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, వైద్య ఖర్చులు ఎలా భరించాలి? ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏదో ఒకటి అమలైనా కొంత ఊరట కలిగేది” అని పలువురు మహిళలు అంటున్నారు.

హామీలకు కాలపరిమితి ప్రకటించాలి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని మహిళలు, బీడీ కార్మికులు కోరుతున్నారు. ఇప్పటికే ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించిన నేపథ్యంలో వాటిని పరిశీలించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చకుండా మళ్లీ దరఖాస్తులు తీసుకోవడం వల్ల ప్రజల్లో గందరగోళం నెలకొంటోందని అంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పెన్షన్లు మంజూరు చేయాలని, కొత్తగా దరఖాస్తుల పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించాలని కోరుతున్నారు.

అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సాయం ఎప్పటి నుంచి అందిస్తారో స్పష్టంగా ప్రకటించి, వివిధవాగ్దానాలను వెంటనే ఖరారు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

ఇకనైనా ప్రభుత్వం కళ్లుతెరవాలి

ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటుతున్న నేపథ్యంలో ఇకనైనా ప్రభుత్వం మహిళలు, వృద్ధులు, బీడీ కార్మికుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోవాలని వారు కోరుతున్నారు. మహాలక్ష్మి పథకంలోని రూ.2,500 హామీని అమలు చేయడంతో పాటు, 2014 కటాఫ్ డేట్ను పునఃపరిశీలించి అర్హులైన ప్రతి బీడీ కార్మికురాలికి పెన్షన్ అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

“హామీలు ఇచ్చినప్పుడు ఉన్న ఆశలు.. ఇప్పుడు అమలు కోసం ఎదురుచూపులుగా మారాయి. మా దరఖాస్తులు ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నాయి. ఇకనైనా వాటిని పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలి. హామీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి” అని మహిళలు, బీడీ కార్మికులు కోరుతున్నారు.

నూతన పింఛన్లలో వృద్ధులు, బీడీ కార్మికులకు మొండిచెయ్యి

బీఆర్ఎస్ నాయకులు గణేష్

రుద్రంగి ఆగష్టు 12 (జనంసాక్షి) నూతనంగా మంజూరు చేస్తున్న పింఛన్లలో వృద్ధులకు, బీడీ కార్మికులకు చోటు కల్పించ కుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోందని రుద్రంగి మండల టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పులూటి గణేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన బుధవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన పింఛన్ దరఖాస్తుల ప్రక్రియలో వృద్ధాప్య పింఛన్లు,బీడీ కార్మికుల పింఛన్లకు అవకాశం ఇవ్వకపోవడం దారుణమన్నారు.గ్రామాల్లో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధులు, రేయింబవళ్లు కష్టపడి బీడీలు చుట్టి జీవనం సాగించే మహిళా కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

6 గ్యారంటీలు ఏమయ్యాయి

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని ఆయన విమర్శించారు. 100 రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి, వృద్ధులకు అన్ని రకాల పింఛన్లకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పింఛన్ ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిందని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఒక్క పైసా కూడా పెంచలేదని మండిపడ్డారు.ఉన్న పింఛన్లు తీసేస్తారేమోనని వృద్ధులు భయపడుతున్నారు.కొత్త పింఛన్లు ఇస్తామంటే ఆశపడ్డ పేదలకు నిరాశే మిగిలింది.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దగాకోరు విధానానికి నిదర్శనం అని గణేష్ అన్నారు.కెసిఆర్ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ 2వేలు,4వేలు అందిందని,కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేయాత పింఛన్ల పేరుతో 4వేలు 6వేలు ఇస్తానని మోసం చేసిందని, ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వా నికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వృద్ధులు, బీడీ కార్మికుల నుండి కూడా దరఖాస్తులు స్వీకరించి,ఇచ్చిన హామీ ప్రకారం రూ.4వేల పింఛన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పోరుమల్లలో ఎక్స్ట్రా మోరల్ గేమ్స్

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఎక్స్ట్రా మోరల్ గేమ్స్

మండల విద్యాధికారి లక్ష్మీనరసయ్య

మేడిపల్లి, ఆగష్టు 12 (జనంసాక్షి): ఒకే మండలంలో విద్యనభ్యసిస్తున్న వివిధ పాఠశాలల్లోని విద్యార్థుల మధ్య క్రీడలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాధికారి లక్ష్మీనరసయ్య , బుధవారం మేడిపల్లి మండలంలోని పోరుమల్ల, కల్వకోట, వల్లంపల్లి గ్రామాల ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో భయాన్ని పారద్రోలి , క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, క్రీడల్లో విద్యార్థులు చేస్తున్న పోరపాట్లను సరిదిద్దడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. పోరుమల్ల పాఠశాల కేంద్రంగా ఎక్స్ట్రా మోరల్ గేమ్స్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. అండర్ 17 , అండర్ 14 కోకో, వాలీబాల్ క్రీడలు ఆయా పాఠశాల జట్ల మధ్య హోరాహోరీగా జరిగాయి ..గెలుపొందిన విద్యార్థులకు నవయుగ స్పోర్ట్స్ సెంటర్ జగిత్యాల వారు బహుమతులు అందజేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ , పీఈటీలు అశోక్, సాగర్ , లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

ఘనంగా తెలంగాణ బోనాలు నిర్వహణ

ముస్తాబాద్ ఆగష్టు 12 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆషాడ మాస చివరి రోజున తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బోనాల పండుగను పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు రంగురంగుల బోనాలు తయారు చేసి అమ్మవారికి సమర్పించడం జరిగింది. అబ్బాయిలు పోతురాజుల వేషంతో ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మరాజిరెడ్డి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పద్మ, బాల లింగం, వీరాస్వామి, యాదగిరి, లక్ష్మణ్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజ శేఖర్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

అల్లిపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో

విద్యార్థినులకు హెచ్ పి వి టీకా పంపిణీ

రాయికల్ ఆగస్టు12 జనంసాక్షి: రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ఎస్ లో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ పి వి (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వాకల్ కాన్సర్) నివారణకు ముందస్తు రక్షణగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంప్‌లో పాఠశాలకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థినులకు సురక్షితంగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయడం జరిగింది. చిన్ననాటి నుంచే ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యాక్సిన్లు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన వ్యాధుల నుంచి రక్షణ పొందోచ్చని ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కె. సత్యనారాయణ, హెచ్ఎస్ ఉమారాణి, ఏఎన్ఎం జె. లత, హెచ్ఏ కె. భూమయ్య, ఆశాకార్యకర్తలు కె. సుజాత, ఎన్. లక్ష్మి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందంఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ముస్తాబాద్ ఆగష్టు 12(జనంసాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళ్ళ హనుమాన్ దేవాలయం నుండి. జనతా పార్టీ జాతీయ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మరియు విద్యార్థుల మధ్య పెద్ద ఎత్తున ముస్తాబాద్ ప్రధాన రహదారి వెంబడి "హర్ ఘర్ తిరంగా జాతీయ జెండాలతో సుమారు 100 మందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కుమ్మరి శంకర్ గారు(రాష్ట్ర నాయకులువేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ హాజరు అయ్యారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాసా సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి, బుచ్చెల్లి మహేశ్వరి, సర్పంచ్ లు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, నక్కాదాసరి రవీందర్, మెంగని శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు కోలా కృష్ణ, నక్కల రాజు, దగ్గు నవీన్, వార్డు మెంబర్ లు మండల ఉపాధ్యక్షులు,తిరుపతి, ప్రశాంత్, కార్యదర్శి మల్లేశం ,జనార్దన్, శ్రీనివాస్ రావు, రమేష్ రెడ్డి,నరేష్, వరి వెంకటేష్,చిగురు వెంకన్న,కార్తీక్ రెడ్డి, రామ్ గోపాల్, కరెడ్ల మల్లారెడ్డి,వేణు గోపాల్, సునందా ,ప్రశాంత్ రెడ్డి, మహేష్, దీటి సత్తయ్య, ప్రశాంత్, వినయ్, అనిల్, శ్రావణ్, బాలరాజు, ఒరగంటి సత్యం, ప్రభాకర్ రెడ్డి, కాసరపు రవి,పీరల విజయ్ కామెతికారి పద్మ, చిర్రం మహేష్ ,విజయ్, చంద్రశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, కో కన్వీనర్ ధను, రాకేష్, శ్యామ్, నర్సింహులు, వెంకటేష్, పాశం, హరీష్, యాదగిరి, అంజిరెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 12 (జనం సాక్షి); భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు.ఈ నెల 15వ తేదీన జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారత స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను అదనపు కలెక్టర్,అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...భారత స్వాతంత్ర్య వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నామని తెలిపారు.డయాస్, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు,సౌండ్ సిస్టం, అవసరమైన మేర కుర్చీలు, త్రాగునీటి సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సిరిసిల్ల శ్రీధర్ బాబు, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూమిలలో అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారం

అక్రమ లేఔట్ లు పెట్టి గుంటలుగా మార్చి విక్రయం

మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్

జమ్మికుంట, ఆగష్టు 12 (జనంసాక్షి): జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామ పంచాయితీ పరిదిలోని సర్వే నే.922 ,సర్వే నే.1065 లో గల వ్యవసాయ భూములను కొంతమంది వ్యక్తులు రియల్ ఎస్టేట్ పేరుతో ఎలాంటి గ్రామపంచాయితీ అనుమతులు లేకుండా అక్రమముగా లేఔట్ లు పెట్టి గుంటలుగా మార్చి అమాయకమైన ప్రజల దగ్గర నుండి లక్షల కొద్ది రూపాయలు తీసుకుంటూ గ్రామా పంచాయితీ కి ఎలాంటి ఆదాయం రాకుండా అక్రమంగా లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పర్లపల్లి రమేష్ మాట్లాడుతూ ఈ అక్రమ లేఔట్ లను ఆపి పై సర్వే నెంబర్ లలొ గల వ్యవసాయ భూమిలకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని కోరుతూ ఈ అక్రమ లేఔట్ లు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామపపంచయితికి ఆదాయం వచ్చేలాగా చేయాలని పంచాయతీ కార్యదర్శి ని ఫిర్యాదులో కోరానని తెలిపారు.

ఉపాధి శిక్షణ సద్వినియం చేసుకోవాలి

ముస్తాబాద్ ఆగస్టు 12(జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రం లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారు మహిళా సంఘా సభ్యులకు వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమం ఈ ఏ పి నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా ఎంబ్రాయిడరీ (మగ్గం) మహిళల కోసం 31 రోజులు ఉచిత నైపుణ్య శిక్షణ మరియు సి సి కెమెరా పురుషుల కోసం 13 రోజుల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ నేర్పించడం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి శిక్షణ కాలంలో ఉచిత ఆహారం కల్పించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఫ్యాకల్టీ సంతోష్ కుమార్ మరియు మహిళ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగినది.ఆసక్తి కలిగిన అభ్యర్థులు మిగిలిన వివరాల కోసం 8985374672, 8465092835 9490091770 సంప్రదించగలరు.

వీణవంక నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పులపాలు చేసి

కార్పోరేట్,పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్నారు

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్..

వీణవంక ఆగస్టు12(జనం సాక్షి)

వీణవంక నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ హయంలో దేశం అప్పుల ఊబిలోకి కోరుకుపోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ విధానాలే కారణమని, సామాన్యులపై ధరల భారం వేయడమే మోడీ విధానమా అని రానున్న రోజుల్లో బీజేపీ పాలనకు చరమ గీతం పాడాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గత 6 రోజులుగా నిర్వహిస్తున్న సిపిఐ ప్రచార జాతా7వ రోజు వీణవంక మండలానికి చేరుకుంది.వీణవంక మండల కేంద్రంలో సభకు సిపిఐ మండల కార్యదర్శి ఇజ్జగిరి రాంగోపాల్ అధ్యక్షత వహించారు.

ప్రచార జాతాకు ముఖ్య అతిథిగా హాజరైన పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై రోజు రోజుకు పెనుభారం మోపుతుందని,విచ్చల విడిగా వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు,నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతుందని,ధరలు

పెరగడం వల్ల ప్రజల జీవనప్రమాణలు దెబ్బతిన్నాయని ఆరోపించారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి డబుల్ ఇంజన్ సర్కార్ వస్తాదనకున్న కళ కలగానే మిగిలిపోకతప్పదని దేశ సంపదను అదానీ,అంబానీ లకు దోచిపెడుతుందని ,పెట్టుబడి దారులకు కోట్ల రూపాయల బకాయిలు మాఫీ చేస్తూ అనేక రాయితీలు ఇస్తుందని,దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు,రాయితీలు ఇవ్వకపోగా కనీస మద్దతు ధర చట్టం అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు ధరల పెరుగలపై సిపిఐ దేశ వ్యాప్తంగా పాదయాత్రలు, ప్రచార జాతాలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్1న ఢిల్లీ లో కార్యక్రమానికి పిలుపునిచ్చామని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతాలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,పొనగంటి కేదారి,మండల కార్యదర్శి ఇజ్జగిరి రాంగోపాల్,జాతా కోఆర్డినేటర్ లు గూడెం లక్ష్మీ,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్,నాగెల్లి లక్ష్మారెడ్డి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ,కొట్టె అంజలి, తదితరులు పాల్గొన్నారు.

పిఆర్సీని వెంటనే ప్రకటించకుంటే అసెంబ్లీనీ ముట్టడిస్తాం

యూఎస్పీసి హెచ్చరిక

మల్లాపూర్ ఆగస్టు12 (జనంసాక్షి)

పిఆర్సీనీ వెంటనే ప్రకటించ డం తో పాటు బాకీ ఉన్న ఆరు డిఎలను వెంటనే విడుదల విడుదల చేయాని ఎడల వచ్చేనెలలో జరిగే అసెంబ్లీనీ ముట్టడిస్తామని యుఎస్పీసి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్న బోజన విరామ సమయంలో 29 డిమాండ్లతో కూడిన వినతిత్రాన్ని అందచేశారు. ఉపాధ్యాయ, విద్యార్థి సమస్యలతో పాటు, జీ వో నంబరు ఇరవై ఐదును సవరించాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, సర్వశిక్షా ఉపాధ్యాయులను, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. అన్ని గురుకులాలకు ఒకే సమయసారిని అమలు చేయాలన్నారు. పిఆర్సి ప్రకటించని యెడల ఈనెల 19 న జిల్లా కేంద్రాల్లో, 29న రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పెద్ద ఎత్తులోమహాధర్నా నిర్వహించ నున్నమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసి నాయకులు అంబటి భూమేశ్వర్, చింత సత్య ప్రకాష్,లావుద్య రాజయ్య, వేముల శ్రీనివాస్, బబ్బురి రాజేందర్, నిరంజన్ గౌడ్, మోలుగురి నరేష్, భూమేశ్వర్, తిరుపతి,ఇల్లేందుల భవాని, రాజా మల్లేష్,ప్రవళిక,శృతి, గణేష్ సూరిగిరాల,దివ్య,వేణుగోపాల్, విక్రమ్, ప్రతాప్, రవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

చండుర్తి (జనం సాక్షి):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశ సమైక్యత సార్వభౌమత్వం దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.

అలాగే నేటి యువత దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవిస్తూ దేశం ముందు మనం తరువాత అనే భావనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్, హన్మయ్య చారి, పెరుక గంగరాజు, బోరుగాయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వీణవంక ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం నిర్వహణ

వీణవంక ఆగస్టు 12 (జనంసాక్షి)

వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఘనంగా జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు, భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమానికి విశేష సేవలు అందించిన డా.ఎస్.ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డా.ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సి. హెచ్. భాస్కర్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ కే.రాజిరెడ్డి, గ్రంథపాలకులు నాగవెల్లి రామ్మోహన్, అధ్యాపక బృందం కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించే కేంద్రంగా,వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే వేదికగా,పోటీ పరీక్షలకు,ఉన్నత విద్యకు అవసరమైన విజ్ఞానాన్ని అందించే ముఖ్యమైన సాధనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ రకాల పుస్తకాలు, దినపత్రికలు, వారపత్రికలు,పోటీ పరీక్షల పుస్తకాలను చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.డా.ఎస్.ఆర్.రంగనాథన్ భారతదేశంలో గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ప్రతిపాదించిన "ప్రతి పాఠకుడికి తన పుస్తకం ప్రతి పుస్తకానికి తన పాఠకుడు"వంటి గ్రంథాలయ సూత్రాలు నేటికీ గ్రంథాలయ వ్యవస్థకు మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం,గ్రంథాలయాన్ని

సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్నప్పటికీ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కత్తరశాల శోభన్ బాబు,సుమ లత, శైలజ,రవీందర్,కరుణ అధ్యాపకేతర సిబ్బంది ఎండి తాజుద్దీన్,ఎండి జమిల్,ఎస్ రాజశేఖర్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించాలి

హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ధర్నా, తహసీల్దార్‌కు వినతిపత్రం

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కేసును తక్షణమే విత్ డ్రా చేసుకోవాలి

హుజూరాబాద్, ఆగస్టు 12 (జనం సాక్షి) :

జర్నలిస్టుల నివేశన స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరించుకోకుండా తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డిని వెంటనే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని హుజూరాబాద్ ప్రెస్ క్లబ్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గంటపాటు నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జక్కని నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, కార్యదర్శి కామని రవీందర్ లు మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీ క్యాంప్‌లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఉత్తర్వుల మేరకు మున్సిపల్ అధికారులు హౌస్ నంబర్లు కేటాయించగా, జర్నలిస్టులు లక్షలాది రూపాయలు వెచ్చించి గృహాలు నిర్మించుకున్నారని పేర్కొన్నారు. అయితే, హుజూరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు రాజేశ్వరి భర్త, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గూడూరు అంజలి మామ అయిన కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి అక్కసుతో కోర్టులో కేసు వేశారని మండిపడ్డారు. మూడేళ్లుగా ఆ కేసును ఉపసంహరించుకోకుండా జర్నలిస్టులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నెరవేరని హామీలు :

ఈ సమస్యపై రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబులకు వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారం లభించలేదని నిరసనకారులు వాపోయారు. కేసు విత్‌డ్రా చేయిస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. గూడూరు స్వామిరెడ్డి తన నిరంకుశ వైఖరిని వీడి వెంటనే కోర్టు కేసును ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ

శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, దేవసాని ప్రియదర్శిని, సృజన, సందెల వెంకన్న, జర్నలిస్టులు మాయకులు నంభి భరని, మామిడి రవీందర్, కేసిరెడ్డి నరసింహ రెడ్డి, అంజన్న, పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ సేవా విద్యా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

యైటింక్లైన్ కాలనీ, (జనంసాక్షి)

యాదవ విద్యార్థి వసతి గృహ నిర్మాణం కోసం ఈ నెల 14వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న 21 రోజుల శ్రీకృష్ణ సేవా విద్యా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. యాదవ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు, వారి భవిష్యత్తుకు అండగా నిలిచే విధంగా వసతి గృహ నిర్మాణాన్ని చేపట్టేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ మేరకు ఎనిమిదవ కాలనీ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి, జనరల్ సెక్రెటరీ గుంపుల ఓదెల యాదవ్, ఎనిమిదవ కాలనీ యాదవ సంఘం అధ్యక్షుడు గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ యాదవ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఉన్నత విద్యను కొనసాగించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా యాదవ విద్యార్థి వసతి గృహాన్ని నిర్మించాలనే లక్ష్యంతో శ్రీకృష్ణ సేవా విద్యా చైతన్య యాత్రను చేపడుతున్నట్లు వివరించారు. ఈ యాత్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రజలను, యాదవ సంఘాల ప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వసతి గృహ నిర్మాణం ఆవశ్యకతను వివరిస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సమాజం నుంచి మరింత ప్రోత్సాహం, సహకారం అవసరమని అన్నారు. యాదవ విద్యార్థులకు విద్యతో పాటు మంచి వాతావరణంలో వసతి కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని నాయకులు తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి

సమాజానికి, దేశానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. 21 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ శ్రీకృష్ణ సేవా విద్యా చైతన్య యాత్రకు యాదవులు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. వసతి గృహ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు.

జక్రాన్‌పల్లిలో వ్యక్తి అదృశ్యం

జక్రాన్‌పల్లి **(జనంసాక్షి):** నారాయణ పేట్ గ్రామంలో ప్రస్తుతం నివాసం ఉంటున్న కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి గ్రామానికి చెందిన గుట్ట కిష్టయ్య (46) అదృశ్యమయ్యాడు. యతలం చిన్న సాయన్న వద్ద వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్న కిష్టయ్య ఆగస్టు 9న మొబైల్ రిపేర్ నిమిత్తం జక్రాన్‌పల్లి వెళ్తున్నానని చెప్పి సైకిల్‌పై ఇంటి నుంచి బయలు దేరాడు. అనంతరం తిరిగి రాకపోవడం తో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య గుట్ట స్వ రూప ఫిర్యాదు మేరకు జక్రాన్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బిసి ఎస్సి ఎస్టీ ఐక్య వేదిక చైర్మెన్ గా దండుగుల అంజిరాజ్ ఎన్నిక

మల్లాపూర్, ఆగస్టు2 (జనంసాక్షి)

మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామ బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం పనిచేసే బిసి ఎస్సి ఎస్టీ ఐక్య వేదిక నూతన చైర్మెన్ గా దండుగుల అంజిరాజ్ వైస్ చైర్మెన్ గా పబ్బతి కిరణ్ క్యాసియర్ గా అరిసెల్ల మనోహర్, ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు ఐక్య వేధిక నిర్వహించిన సమావేశంలో ఐక్య వేదిక నాయకులు పాల్గొని అంజిరాజ్ పేరును ప్రతిపాదించగా, అందరూ ఆమోదం తెలిపారు.దండుగుల అంజిరాజ్ గత కొంతకాలంగా వెనుకబడిన వర్గాల సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఐక్య వేదిక మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దండుగుల అంజిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిసి, ఎస్సి, ఎస్టీల సమస్యల పరిష్కారం మరియు హాక్కుల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకుల సంపతి ఆశాలు, కడకుంట్ల సాయి,పోతుకంటి శ్రీనివాస్,బెజ్జరపు సుధర్శన్ నూతిపెల్లి మురళీ,మైలారం అశోక్, మిర్యాల ప్రభుకర్ ,రాపర్తి నర్సయ్య బోడ సురేంధర్ బల్సాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో 200 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో ఘనంగా తిరంగా ర్యాలీ

గన్నేరువరం, ఆగష్ట 12 (జనంసాక్షి):

80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 200 మీటర్ల పొడవైన భారీ త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు చేతబట్టి రాజీవ్ రహదారి పై నుండి గుండ్లపల్లి వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘు నరేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జాతీయ జెండా భారతదేశ సార్వభౌమత్వానికి, ఐక్యతకు, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, పీచుపల్లి సర్పంచ్ సామా రాజిరెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి,బండి తిరుపతి,బొమ్మాడి సురేందర్ రెడ్డి, పుల్లెల రాము, గన్నేరువరం 8వ వార్డు సభ్యుడు మచ్చ సాయికృష్ణ, పంబాల రాజశేఖర్,పకిడి మహేందర్, బోయిని అభిషేక్, చొక్కాల లక్ష్మయ్య, కుర్ర హరీష్, ప్రజలు, విద్యార్థులు,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుస్తాపూర్లో గ్రామ దేవతలకు జలాభిషేకం

మల్లాపూర్, ఆగస్టు12 (జనంసాక్షి)

మండలంలోని కుస్తాపూర్ లో గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. విడిసి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇంటికొకరు చొప్పున మొగిలిపేట శివారులోని గోదావరి నదికి వెళ్లి పుణ్య స్నానమాచరించి గోదావరి జలాలను బిందెలలో నింపుకొని కాలినడకన కుస్తాపూర్ గ్రామానికి చేరుకొని గ్రామ శివారులో గల ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్ల మధ్య గంగపుత్రుల గొల్లెం విన్యాసాల తో ఊరేగింపుగా తరలివచ్చి గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్లా రాజేశ్వర్ ఉపసర్పంచ్ సరికెల మహిపాల్, పంచాయతీ కార్యదర్శి నోముల నారాయణరెడ్డి, వార్డు సభ్యులు, అన్ని కుల సంఘాల పెద్దమనుషులు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రయాణ ప్రాంగణం ను సందర్శించిన డిపో మేనేజర్

మల్లాపూర్ ఆగస్టు12(జనం సాక్షి)

మల్లాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ను మెట్పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ డి.హరి గ్రామపంచాయతీ సర్పంచ్ గత ఎనిమిది నెలలు గా ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ప్రయాణ ప్రాంగణంలోని గుంతలు పూడ్చి వేయించామని,అలాగే విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్ సమస్యలు తీర్చాలని,అదనం గా ఒక ట్రిప్ బస్ నడిపించాలని కోరారు.సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని డిపో మేనేజర్ హరి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టి.ఐ.త్రీ నాగన్న, వార్డు సభ్యులు మహమ్మద్ షబ్బీర్,నాయకులు ఎదులపురం శంఖర్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం బైక్ ర్యాలీ

ధర్మపురి జగిత్యాల జిల్లా ఆగస్టు 11/08(జనంసాక్షి) :

భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ ఉ రాష్ట్ర శాఖ ఉ జిల్లా శాఖ పిలుపుమేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈరోజు బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ విగ్రహం నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం, వివేకానంద, పటేల్ విగ్రహం గాంధీ నందు శివాజీ విగ్రహానికి చేరుకున్నారు.ఇట్టి సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ ఒక తాటి పైకి తెచ్చే విధంగా దేశం కోసం ధర్మం కోసం ప్రశాంతమైన వాతావరణంలో బతకడంలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా తన ఇంటిపై జాతీయ జెండా ఎగిరేవేయాలని భారత ప్రధానమంత్రి నరేందర్ మోడీ పిలుపునివ్వడం జరిగింది. నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్క పౌరుడికి దేశం పట్ల గౌరవం భక్తిశ్రద్ధలు ఉండే విధంగా చేయాలని అలాగే దేశద్రోహుల గుండెల్లో గుణపాలు దించే విధంగా చేయాలని దేశాన్ని విచ్చిన్నం చేయాలని ప్రయత్నిస్తున్న వారికి గుణపాఠం చెప్పే విధంగా తిరంగిర్యాలీలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా దేశభక్తిని చాటడం కోసం ఇంటిపై జెండా ఎగరవేయాలని కోరడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు తన ఇంటిపై జెండాలు ఎగురవేసి నరేంద్ర మోడీ ని బలపరచావలసిందిగా కోరుతున్నాం.ఇట్టి కార్యక్రమంలో కార్యకర్తలు ,నాయకులు, జాతీయ వాదులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఏడుగురికి 70,000 జరిమానా ఇద్దరికీ ఐదు రోజులు జైలు శిక్ష

కమ్మర్పల్లి ఆగస్టు 12 (జనంసాక్షి): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఏడుగురికి 70 వేల జరిమానా ఇద్దరికీ ఐదు రోజులు జైలు శిక్ష విధించినట్టు ఆర్మూర్ న్యాయ మూర్తి తీర్పు వెల్లడించారని కమ్మర్పల్లి ఎస్సై సిహెచ్. సతీష్ తెలిపారు. మండ లంలో వాహనాల తనిఖీలు చేస్తుంటే మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఏడుగురు వ్యక్తులను బుధ వారం రోజున కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి విచారణ జరిపి తీర్పు వెల్లడించారని అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ మద్యం సేవిం చి వాహనాలు నడపడం వలన మీ ప్రా ణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే నిరప రాధుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది కావున ప్రతి ఒక్కరు ట్రా ఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ఎవరైనా ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిం చి మద్యం తాగి వాహనాలు నడిపే వారి పై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్ప వని వాహనదారులు విధిగా ట్రాఫిక్ ని బంధనలు పాటించి సురక్షితం గా ప్రయా ణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హత్యాయత్నం కేసులో ఒకరు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 12, (జనంసాక్షి) :
వెంకటాపూర్ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్‌లో నివాసం ఉంటున్న చింతల సత్యనారాయణ, నిందితుడైన కడమంచి శ్రీనుకు మధ్య గతంలో గొడవ జరగగా అట్టి విషయం మనసులో పెట్టుకొని ఈ నెల 10న వెంకటాపూర్ గ్రామంలో ఒక కల్లు కంపౌండ్ దగ్గర సత్యనారాయణ కళ్ళు తాగుతున్నాడు అని తెలిసి నిందితుడైన కడమంచి శ్రీను పథకం ప్రకారం సత్యనారాయణని ఎలాగైన చంపాలనే ఉద్దేశంతో గొడ్డలి తీసుకొని అక్కడికి వెళ్ళినాడు.అక్కడ కడమంచి శీనుకు, సత్యనారాయణకు చిన్న వాగ్వాదం జరగగా కడమంచి శ్రీను కోపంతో తాను తెచ్చుకున్న గొడ్డలితో సత్యనారాయణ తలపై నరికి, తరువాత శ్రీను అక్కడనుండి పారిపోయినాడు.ఇట్టి విషయంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్.రమేష్ గారు కేసు నమోదు చేయగా ,ఎల్లారెడ్డిపేట సీఐ ఓ.వెంకటేష్ దర్యాప్తు ప్రారంభించి సాక్షాదారాలను సేకరించి కడమంచి శీనును కోర్టులో హాజరుపరచగా సిరిసిల్ల మెజిస్ట్రేట్ కడమంచి శీనుకు జ్యూడిషల్ రిమాండ్ విధించినారు.గతంలో కడమంచి శ్రీనుపై ఒక మర్డర్ కేసు ఉండగా అట్టి కేసు విషయంలో జైలు శిక్ష అనుభవించి వచ్చినాడని ఎస్ఐ తెలిపారు.

బోధన్ మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

బోధన్, ఆగస్టు 12 (జనంసాక్షి) :
హర్ ఘర్ తిరంగా లలో భాగంగా బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్, వార్డ్ సభ్యులు అశోక్, హన్మాండ్లు, రమేష్, రాజు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, లక్ష్మా రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, బీజేపీ సీనియర్ నాయకులు లచ్చప్ప, రాజన్న, బాబురావు, అశోక్, పవన్, సంతోష్, బూత్ అధ్యక్షులు శివ, బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువకులు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ ఎల్ ఎన్ ప్యానల్ ఇన్స్ పెక్షన్ టీం నిబంధనల ప్రకారం నియమించాలి

టి ఎస్ యూటీఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

జగిత్యాల ఆగస్టు 12 (జనం సాక్షి):
జిల్లాలో ఏర్పడిన ఎఫ్ ఎల్ ఎన్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం నియామకాలను గతంలో మాదిరిగానే నిబంధనలకు అనుగుణంగా రాత పరీక్ష నిర్వహించి నియామకాలు చేపట్టాలని, గత విద్యా సంవత్సరం పనిచేసిన ఇన్స్పెక్షన్ టీం లకు రవాణా భత్యాలను చెల్లించాలని జిల్లా విద్యాధికారి కే. రాముకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ లు బుధవారం వినతి పత్రం అందజేశారు.

సెప్టెంబర్ 9, న వరంగల్ లో జరిగే,జాతీయ మహాసభను విజయవంతం చేయండి

- జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం లో సమీక్ష సమావేశం
- కుల వివక్షత సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం నూతన నిర్మాణం

కథలాపూర్ ఆగస్టు 12 (జనంసాక్షి)
ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, కథలాపూర్ మండలం సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి జగిత్యాల జిల్లా ఇన్చార్జ్, రేణుకుంట్ల సాగర్ మాదిగ, హాజరై మాట్లాడుతూ "పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ సమాజంలో ప్రతి పేద కుటుంబానికి ఉపయోగపడే విధంగా ఎన్నో పోరాటాలు చేసి సమాజంలో అన్ని వర్గాల పేద వర్గాలకు ఫలాలు అందించారు. జాతి సమగ్ర అభివృద్ధికై అలాగే అన్ని వర్గాలలో పేదల సమగ్ర అభివృద్ధికై అలాగే అన్ని వర్గాలలో పేదల సమగ్ర అభివృద్ధికి కూడా ఎమ్మార్పీఎస్, శక్తివంత లేకుండా పాట పాటుపడడం ఎమ్మార్పీఎస్, లక్ష్యం అన్నారు. పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రావు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఎమ్మార్పీఎస్, లక్ష్యం మని అన్నారు.అదేవిధంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, "పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాబోవు రోజుల్లో సామాజిక ఆర్థిక అసమానతపై మరో పోరాటానికి మాదిగలు సిద్ధంగా ఉండాలని రేపు సమాజానికి మాదిగ జాతి సామాజిక ఉద్యమానికి దిక్సూచిలా ఉండేలా ఉద్యమం నిర్మాణం జరగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, జిల్లా నాయకులు చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, కాశవతుల లక్ష్మీరాజం మాదిగ, కథలాపూర్ మండలం నాయకులు మారంపల్లి వినోద్ మాదిగ, మారంపల్లి జీవన్ కుమార్, గోదురు అనిల్, బోయిని గణేష్, సుంకే వివేక్, దితరులు పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీలో నూతన విధానం

రైతులు సహకరించాలి ఎంఎఓ

మల్యాల ఆగస్టు 12 (జనం సాక్షి)
మల్యాల మండలంలోని రైతులందరూ ఎరువుల అవసరం వచ్చిన తర్వాత కాకుండా,ముందుగానే ఎఫ్ ఎఫ్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఎం.ఎ.ఓ.కే. చంద్ర దీపక్ కోరారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ అనే నూతన డిజిటల్ విధానాన్ని 2026 ఆగస్టు 17 వ తేదీ నుండి అమలుపరచనిందని ఫార్మర్ ఐడి,ఆధార్,మొబైల్ నంబర్,భూమి వివరాలు సిద్ధంగా ఉంచుకొని నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానానికి భిన్నంగా,రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు నూతన విధానాన్ని ప్రవేశపెడుతుందని యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు లేదా నమోదు సంబంధిత ఇబ్బందులు ఎదురైనట్లయితే,తమ గ్రామ ఏఈఓ లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చు అని రైతులు ఈ నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మండల వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేశారు.

బాల్కొండ మండలం ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ మండల్ 12 ఆగస్టు బుధవారం (జనంసాక్షి):
ప్రింట్ మీడియా బాల్కొండ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా తొగటి మురళీమోహన్, ప్రధాన కార్యదర్శిగా రాజుల రామనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నార్ల రాజు,ఉప అధ్యక్షులుగా కల్లెం భోజన్న, కోశాధికారిగా షేక్ షాదుల్లా, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుందని కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు బ్రహ్మ రౌతు నర్సింగరావు, కటకం శంకర్, వెంకటేష్, షేక్ యూసుఫ్, భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాం సర్పంచ్ గండి నారాయణ

రుద్రంగి ఆగస్టు 12(జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో మొన్నటి వరకు కురిసిన భారీ వర్షాలకు లింగాల పోసవ్వ, పోతయ్యకు చెందిన ఇండ్లు కూలిపోయాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గండి నారాయణ బుధవారం కూలిన ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన పోసవ్వ ఇండ్లు వర్షాల కారణంగా కూలిపోవడం బాధాకరమన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో ఇంకా ఎవరికైనా శిథిలావస్థలో ఉన్న ఇండ్లు,పూరి గుడిసెలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని తెలిపారు.నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఆయన వెంట అక్కినపెల్లి శ్రీనివాస్,దయ్యాల రమేష్,దాసరి గంగరాజం, వొడ్యారపు ఆనంద్, మల్యాల లింగయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

కథలాపూర్ ఆగస్టు 12 (జన్మ సాక్షి)
కథలాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రోజున ఉదయం గిర్దవర్ వరి.రవీందర్ విధి నిర్వహణ లో ఉన్న సమయంలో కాంట్రాక్టర్ వెంకట నర్సింగ్ రావు మరియు అతని కొడుకు పృధ్వీ ధర్ రావు లు ఒక కాంట్రాక్ట్ పర్మిషన్ విషయంలో మండల తహసీల్దార్ కార్యలయానికి వచ్చి వారి యొక్క కాంట్రాక్టు పని కోసం ఇసుక రవాణా అవసరం అని మండల తహశీల్దార్ మరియు గిర్దవర్ కి అనుమతి పత్రం ఇవ్వగా అది మా పరిధిలో లేదు పై అధికారుల నుండి అనుమతి తీసుకోవాలి అని అని రెవిన్యూ అధికారులు తెలుపడంతో ఆగ్రహించిన వెంకట నర్సింగరావు మరియు అతని కొడుకు పృధ్వీ ధర్ రావు ఇద్దరు గిర్దావర్ ని వ్యక్తిగతంగా దూషించి విధులకు ఆటంకం కలిగించి, దౌర్జన్యం చేస్తూ బెదిరిస్తూ,చేతులతో నెట్టివేసినారు అని పిర్యాది అయిన మండల గిర్దావర్ రవీందర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కథలాపూర్ ఎస్సై తెలుపడం జరిగింది.

శ్రీసిద్ధరామేశ్వర స్వామి ఆలయ ఉండి లెక్కింపు

హుండీ ఆదాయం 5.41 లక్షలు

భిక్కనూరు ఆగస్టు 12 (జనం సాక్షి):
భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మాక్షేత్రంలో బుధవారం హుండీ లెక్కింపు గత ఐదు నెలల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని లెక్కించగా మొత్తం రూ.5,41830/-వచ్చినట్లు

ఆలయ కార్య నిర్వహణ అధికారి వి శ్రీధర్ రావు వెల్లడించారు, ఉండి లెక్కింపులో మిశ్రమ బంగారం, వెండి వస్తువులు, విదేశీ కరెన్సీ నోట్లు లభించలేదని దేవదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ తెలిపారు, హుండీ లెక్కింపు క్రమంలో అలయ అనువంశ అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, ఆలయ పున:నిర్మాణ కమిటీ చైర్మన్ పాముల లింబాద్రి, కమిటీ సభ్యులు కామారెడ్డి సేవా సమితి సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

కలిగోట్‌లో ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో చోరీ

జక్రాన్‌పల్లి (జన్మ సాక్షి) : కలిగోట్ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగి మహ్మద్ సలీం ఇంటి తాళాలు పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు రూ. 50 వేల నగదు చోరీ చేశారు. జక్రాన్‌పల్లి ఎస్సై జి. మహేష్ వివరాల ప్రకారం.. సలీం కామారెడ్డి కలెక్టరేట్‌లోని పే అండ్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్నారు. ఆగస్టు 11న ఇంటికి తాళం వేసి కామారెడ్డి వెళ్లగా, ఆగస్టు 12న ఇంటి తలుపు తెరిచి ఉండటాన్ని పొరుగువారు గుర్తించి సమాచారం ఇచ్చారు. ఇంట్లోని రూ. 50 వేల నగదు చోరీ అయినట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న పెన్షన్ల సర్వే.పెన్షన్లు సద్వినియోగం చేసుకోవాలి

- ఈనెల 31 చివరి తేదీ. 11వ వార్డు కౌన్సిలర్ కల్వల లక్ష్మి ఓదెలు

సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పెన్షన్ పథకాన్ని నిరుపేదలైన అర్హులైనటువంటి వారు ఆగస్టు 15,నుండి పెన్షన్లు మంజూరు చేసేందుకు గాను ప్రభుత్వం నిర్ణయించడంతో, బుధవారం 11వ,వార్డులో అర్హులైనవారి ఇంటికి ప్రత్యేకంగా వెళ్లి 11వ వార్డు కౌన్సిలర్ కల్వల శంకరమ్మ –ఓదేలు,మున్సిపల్ సిబ్బంది పెన్షన్ దరఖాస్తు ఫారాలను,పూర్తి చేశారు.పెన్షన్ కు అర్హులు ఒంటరి మహిళలు,వికలాంగులు పుట్టుకతో అంగవైకల్యం కలిగినవారు,గీతా కార్మికులు,నేత కార్మికులు మాత్రమే అర్హులన్నారు.వృద్ధులకు మాత్రం తర్వాత ఇస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ న్యాతరి రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ వితంతు ఒంటరి మహిళ పెన్షన్ల మంజూరు

- మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈ నెల 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించడం,ఈనెల 31 న గడువు ముగియనుండడంతో, మున్సిపల్ లోని పలు వార్డులలో వార్డు ఆఫీసర్లతో పాటు, కౌన్సిలర్లు ఇంటింటికి తిరిగి వృద్ధాప్య, వికలాంగ వితంతు, ఒంటరి మహిళ, గీత కార్మికుల, పలు పెన్షన్ల కొరకు బుధవారం మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ అర్హుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ వార్డులో అర్హులైన వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ తో పాటు పలు పెన్షన్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఇంటింటికి తిరిగి సూచించారు.

బెల్ట్ షాపులపై సర్పంచ్ చిలుక స్రవంతి ఫైర్

- నోటీసుల జారీ - వెంటనే మూసివేయాలని తీర్మానం

సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) :

మండలంలోని తొ గర్రా యి గ్రామ సర్పంచ్ చిలుక స్రవంతి బెల్ట్ షాప్ నిర్వాహకులపై ఫైర్ అయ్యారు. తొగర్రాయి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే ఎత్తివేయాలని గ్రామ పంచాయతీలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చిలుక స్రవంతి మాట్లాడుతూ తొ గర్రాయి గ్రామాన్ని మధ్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. బెల్ట్ షాపుల నియంత్రణకు తనతో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామానికి చెందిన బెల్ట్ షాపు నిర్వాహకునికి పంచాయతీ కార్యదర్శి నోటీను అందజేశారు. నిబంధనలు విస్మరిస్తే పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా తిరంగా బైక్ ర్యాలీ

బోయిన్ పల్లి ఆగస్టు 12 (జనంసాక్షి)

భారతీయ జనతా పార్టీ బోయిన్ పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎడపల్లి పరుశురామ్ నాయకత్వంలో బుధవారం ఘనంగా తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరుశురామ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే సందేశంతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజాప్రతినిధులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడం

కోసమే హర్ ఘర్ తిరంగా ర్యాలీ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని, ఆగస్టు 12, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జెండా ఊపి ర్యాలీ ని ప్రారంబించారు. గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు మంథని పుర వీదూలగుండా భారీ జాతీయ పతకం తో తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ... మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనల మేరకు మంథని పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించడానికి, జాతీయ సమగ్రతను అస్తిత్వాన్ని కాపాడం కోసం దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకురావాలని దృఢ సంకల్పంతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు నివ్వడం జరిగింది. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరేయాలని అన్నారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల ఆత్మార్పణ బలిదానాల వల్ల మనకు స్వాతంత్రం వచ్చిందని వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా విశ్వ గురువుగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్, సుమారు వేయికి పైగా అన్ని పాఠశాలల విద్యాధ్ని విద్యార్థులు పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్ రికార్డ్ కరాటే మాస్టర్ సుంకరి యాదయ్యకు ఘన సన్మానం

జమ్మికుంట, ఆగస్టు 12 (జనంసాక్షి):

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ కరాటే గ్రాండ్ మాస్టర్ సుంకరి యాదయ్య ఇటీవలే కట్టాస్ పోటీలో 66 సంవత్సరాల ప్రతిభని చాటి గిన్నిస్ వరల్డ్ బుక్కు రికార్డు సొంతం చేసుకొని హైదరాబాదులో లో లెజెండ్ సర్టిఫికెట్ బంగారు పతకాన్ని పొందారు.ఈ సందర్భంగా బుధవారం జమ్మికుంట పద్మశాలి వీధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణ ఆచార్యులు, ప్రతినిధులు కేదారీశ్వర్, ఏ.వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, తమ్మారావు, ప్రభాకర్ రావు, రమేష్, రామారావు, సంపత్ రావులు సుంకరి యాదయ్యను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

ఇంటింటా మొక్కలు పెంచాలి.. కాలుష్యం నివారించాలి

సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు

రామగిరి, ఆగస్టు 12 (జనం సాక్షి):

ప్రతి ఒక్కరూ ఇంటింటా మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు కోరారు. రత్నాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఉసిరి, మందార, గన్నేరు, తంగేడు, కదంబం తదితర ఆరు మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను ఇంటి ఆవరణలో నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు పెంచడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు.ఇంటి ఆవరణలో కూరగాయల మొక్కలను కూడా పెంచుకుని సొంతంగా కూరగాయలు పండించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, కార్యదర్శి గంగుల సంతోష్, వార్డు సభ్యులు కలవేన రవి, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామని గుండాలకు విద్యార్థుల విద్యా విహారయాత్ర..

అంతర్గాం, జనంసాక్షి :

విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు ప్రత్యక్ష అనుభవం ద్వారా విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ డాక్టర్ పి.సవిత నేతృత్వంలో వృక్షశాస్త్ర విభాగం విద్యార్థులకు, డాక్టర్ జి.శారద నేతృత్వంలో భౌతిక శాస్త్ర విభాగం విద్యార్థులకు ఉభయుల సంయుక్త ఆధ్వర్యంలో రామని గుండాలకు ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు.

ఈ విద్యా విహారయాత్రలో విద్యార్థులు అధ్యాపకులతో కలిసి రామగుండం లోని రామని గుండాలను సందర్శించారు. అక్కడి ప్రకృతి అందాలు, భౌగోళిక విశేషాలు, పర్యావరణ సంరక్షణ వ్యవస్థల ప్రాధాన్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అధ్యాపకులు విద్యార్థులకు అక్కడి సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతితో మానవ సంబంధం గురించి వివరించారు. వన్య ప్రాణులు జనా వాసం లోకి రావడాన్ని నివారించుటకు ఫల వృక్షంలను పెంచడానికి విత్తన బంతులను (సీడ్ బాల్స్) విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఉత్సాహంగా వెదజల్లారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి అధ్యాపకుల బృందం శ్రీదేవి, సుమలత, నివేదిత పాల్గొని, ప్రకృతి, పరిసరాలను పరిశీలించి విద్యార్థులను గైడ్ చేసారు. ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా దృక్పథం, బృంద స్ఫూర్తి, పర్యావరణ అవగాహన, ఆచరణాత్మక జ్ఞానం పెంపొందాటుతుందని డాక్టర్ పి. సవిత, డాక్టర్జీ శారద వివరించారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులకు, సిబ్బందికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు ఇలాంటి విద్యా విహారయాత్రలు మరింత జ్ఞానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయని నిర్వాహకులు సవిత, శారద తెలిపారు.

బావుపేట రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించింది కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12 (జనంసాక్షి) :

కరీంనగర్ – కామారెడ్డి ప్రధాన రహదారిలో పూర్తిగా చెడిపోయిన బావుపేట రోడ్డు మరమ్మత్తుల కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన ఎంపీ నిధుల నుండి రూ. 16 లక్షలు కేటాయించినందుకు బిజెపి కొత్తపల్లి మండల పక్షాన ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు అధ్యక్షులు కుంట తిరుపతి చెప్పారు. బావు పేట వద్ద రోడ్డు మరమ్మత్తుల కోసం రూ. 16 లక్షల ఎంపీ నిధులు కేటాయించడం పట్ల కొత్తపల్లి బిజెపి శాఖ హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ... రోడ్డు మరమ్మతుల కోసంనిధులు ఇచ్చింది కేంద్రమంత్రి బండి సంజయ్ అయితే.. కరీంనగర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే క్రెడిట్ కోసం పాకులాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. బావుపేట రోడ్డు నిర్మాణానికి కేంద్రమంత్రి బండి సంజయ్ నిధులు మంజూరు చేస్తే, ఆ ఘనతంతా తమదేనంటూ బిఆర్ఎస్ నేతలు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రచారం చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల చేయలేదని, నేడు సోషల్ మీడియా వేదికగా రోడ్డు మరమతు విషయంలో బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసుకోవడం పట్ల ఆయన మండిపడ్డారు. కరీంనగర్ కామారెడ్డి ప్రధాన రహదారులో ప్రజల ప్రయాణ ఇబ్బందులను తొలగించేందుకు తక్షణ స్పందించి రూ.16 లక్షలు కేటాయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు కొత్తపల్లి మండల ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

◆నిధుల ఘనత తమదేనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల ప్రచారం చేసుకోవడానికి సిగ్గుండాలి

◆కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి

అంగన్వాడి ఆయాలకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా చీరల పంపిణీ

ట్రస్టు నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్

హుజూరాబాద్ ఆగస్టు 12 (జనంసాక్షి) :

బుధవారం రోజు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండలంలోని అన్ని అంగన్ వాడి కేంద్రాలలో పనిచేస్తున్నటువంటి 47 మంది ఆయాలకు (సేవకులు) ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ చీరలను, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. సుగుణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ... అంగన్వాడి పిల్లలకు తల్లిలాగ సేవలను అందిస్తున్న ఆయాల సేవలను మధురమ్మ ట్రస్ట్ వారు గుర్తించి చీరలు అందించడం అభినందనీయమని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ... అంగన్వాడికి కేంద్రానికి వచ్చే చిన్నపిల్లలకు భోజనం తినడంలో సహాయం చేయడము, అంగన్వాడి కేంద్ర పరిసరాలను శుభ్రపరచడము, పిల్లలను సురక్షితంగా కేంద్రానికి తీసుకొని రావడము, ఇంటికి పంపడంలో బాధ్యత వహిస్తున్నటువంటి అంగన్వాడి ఆయాల సేవలు వెలగట్టలేమని తెలిపారు. తక్కువ వేతనంతో పని చేస్తూ, పిల్లలను తమ పిల్లల్లాగా చూడడం అభినందనీయం అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఏ. భవాని మాట్లాడుతూ... తాను గత నాలుగు సంవత్సరముల నుండి మధురమ్మ ట్రస్ట్ వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను చూస్తున్నానని, విద్యార్థులకు ప్లేట్లు, పరీక్ష ప్యాడ్లు, డిక్షనరీలు ఇవ్వడం, టాలెంట్ టెస్టులు నిర్వహించడం సమాజంలో పేదలకు వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేయడము మనం చూస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు పి. రమ్య, సిహెచ్ జ్యోతి, కే. ప్రతిభ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎన్. మహేందర్, టి. రమేష్, మానవ వికాస వేదిక అధ్యక్షులు రొంటాల బుచ్చయ్య, మండలంలోని ఆయాలు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యుడిగా కాశెట్టి కుమార్

హుజూరాబాద్, ఆగస్టు 12 (జనం సాక్షి) :

బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యుడిగా సీనియర్ నాయకులు, సామాజిక వేత్త కాశెట్టి కుమార్ ఎన్నికయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు ఆదేశాల మేరకు కిసాన్ మోర్చ్ రాష్ట్ర కమిటీలను ప్రకటించారు. ఇందులో కాశెట్టి కుమార్ను రాష్ట్ర లీగల్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశెట్టి కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీలో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావుకు, బీజేపీ అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశానికి ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన దిశగా వేగంగా ముందుకు సాగుతుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న కృషిని, సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తానని, యువతలో చైతన్యం నింపుతానని అన్నారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియుఎఫ్)రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాజుల శ్రీనివాస్ గౌడ్

ఎండపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి :-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, తగిన ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరగాలనే సంకల్పంతో టీ యు ఎఫ్ పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రూ.25 వేల పెన్షన్,ఉచిత బస్సు ప్రయాణం, 250 చదరపు గజాల ఇంటి స్థలం, 10 లక్షలు ఇంటి నిర్మాణ ఖర్చులకు అలాగే ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

ఇల్లంతకుంట ప్యాక్స్ ఛైర్మెన్ గా ఉట్కూరి రమణారెడ్డి

ఇల్లంతకుంట జూలై 12(జనంసాక్షి)

ఇల్లంతకుంట మండలం సోమవారంపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఉట్కూరు రమణారెడ్డి ని ఇల్లంతకుంట ప్యాక్స్ ఛైర్మన్ గానియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

చందూర్ లోని బీసీ బాలుర వసతిగృహ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని బోధన్ ఆర్డీవోకు ఫిర్యాదు

బోధన్, ఆగస్టు 12 (జనంసాక్షి) :

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం చందూర్ బీసీ బాలుర వసతిగృహ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని బోధన్ ఆర్డీవో విజయ కుమారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ, 11 వ తేదిన చందూర్ లోని బీసీ వసతి గృహ వార్డెన్ కల్పలత విద్యార్థులపై తప్పుడు ఆరోపణలు చేసి సిగరెట్స్ తాగారా ఏంట్రా అంటూ బూతులు తిడుతూ దాదాపు 10 మంది విద్యార్థులపై దౌర్జన్యంగా దాడి చేసి విద్యార్థులకు గాయాలపాలు చేయడం జరిగిందన్నారు. అనవసరంగా విద్యార్థులపై తప్పుడు ఆరోపణలు చేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిన వార్డెన్ కల్పలతపై తక్షణమే విచారణ చేపట్టి నిజానిర్ధారణ బయటకు ప్రవేశపెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ నాయకులు పి. గణేష్, సన్నీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సాలూర తహసీల్దార్ కు ఉపాధ్యాయుల వినతి

బోధన్, ఆగస్టు 12 (జనంసాక్షి) :

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాలూర మండల తహసీల్దార్ అజమత్ నవాజ్ కు విరామ సమయంలో సమస్యలపై ఉపాధ్యాయులు మెమోరాండం ఇచ్చారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని తేదీ 01-07 2023 నుండి అమలు చేయాలని, ఉద్యోగుల,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఆరు విడతల డిఏను వెంటనే మంజూరు చేయాలి, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలను వెంటనే విడుదల చేయాలి, సిపిఎస్ ను రద్దు చేసి ఒపీఎస్ ను పునరుద్ధరించాలి, ఈహెచ్ సీటీ సమర్థవంతంగా అమలు చేయాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఠల్ కాంబ్లే, అరుణ్ కుమార్, అబ్బయ్య విజయ్ కుమార్, రాజ్ కుమార్, సంగీతరావు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య, బీడీ కార్మికులకు పింఛన్లను మంజూరు చేయాలని ఎంపీడీవోకు బీజేపీ నాయకుల వినతి

ఎడపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి) :

ఎన్నికల హామీలను విస్మరించి వృద్ధాప్య మరియు బీడీ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయక పోవడం అన్యాయమని, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో బుధవారం ఎడపల్లి మండల అభివృద్ధి అధికారికి బిజెపి నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రాంచందర్, బీజేపీ మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, బీజేపీ జిల్లా మీడియా ఇంచార్జ్ కూరెళ్ల శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, ప్యాట గంగాధర్, కంజరి ప్రదీప్ కుమార్, ద్యాకం సాయిరెడ్డి, కంజరి అభినవ్, బర్దిపూర్ విట్టల్, కట్కనీ శంకర్, అనిరుద్ గౌడ్, రాఘవేందర్, మార సాయి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల బుకింగ్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు తీసుకొచ్చింది

జగిత్యాల జిల్లా, జనంసాక్షి,

ఇప్పటివరకు యూరియా బుకింగ్‌కు మాత్రమే ఉపయోగిస్తున్న ఈఇఖీఎఒఎజిఇఖీ ఖూఐఎజొఉ ంఖఖ గడువు ఆగస్టు 12తో ముగియనుంది. దీంతో ఆగస్టు 13 నుంచి ఈతీజీఎవలినీతీని టనీతీ ఈవతీవితిశ్రీతిఖివతీ ూజీశ్రీవ (ఈఈూ) యాప్ ద్వారా అన్ని రకాల ఎరువుల బుకింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ విషయాన్ని ఎండపల్లి మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ 'మన తెలంగాణ' ఎండపల్లి మండల విలేఖరి నాగసముద్రాల శ్రీనివాస్ విశ్వకర్మకు తెలిపారు. కొత్త విధానంలో రైతులు యూరియాతో పాటు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు, నత్రజని (ఔ), భాస్వరం (ఖ), పొటాషియం (ఐ) తదితర ఎరువులను బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

లభ్యతపై స్పష్టతకు అవకాశం

ఎరువుల బుకింగ్ నుంచి విక్రయాల వరకు ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ విధానం దోహదపడుతుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల వివరాలను ముందుగానే నమోదు చేసుకోవడం ద్వారా సరఫరా, లభ్యతపై మెరుగైన సమాచారం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలి.ఆగస్టు 13 నుంచి కొత్త విధానం అమల్లోకి రానున్నందున రైతులు బుకింగ్ సమయంలో తమకు అవసరమైన ఎరువుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. యాప్ వినియోగంలో ఇబ్బందులు లేదా ఎరువుల లభ్యతపై సందేహాలు ఉంటే సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ సూచించారు. రైతులకు కొత్త యాప్‌పై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకరిస్తారని తెలిపారు.

గాయత్రి డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో గోపై ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్లేస్మెంట్ డ్రైవ్

పెద్దపల్లి,ఆగస్టు 12 (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ డ పీజీ క ళా శా ల లో బుధవారం గోపై ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్లేస్మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపై టీం హెచ్ ఓ డి విశ్వరూపిణి ,హెచ్ఆర్ నఫిజా పాల్గొని ఉద్యోగ అవకాశాల గురించి వర్క్ ఎన్విరాన్మెంట్ గురించి జాబ్ రోల్ అండ్ కెరీర్ ప్రాస్పెక్ట్స్ మరియు వర్క్ ఎక్స్పీరియన్స్ గురించి విద్యార్థుల అమూల్యమైన కెరీర్ గురించి తెలియజేస్తూ విద్యార్థుల్లో కాన్ఫిడెన్స్ పెంచడం జరిగింది. 60 మంది విద్యార్థులు పాల్గొని వాళ్ళ రెస్యూమ్స్ అందజేయడం జరిగింది. ఈ అవకాశం కల్పించిన గోపై టీం ను కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

డ్రగ్స్, దుమపానం, మధ్యపానంకు యువత దూరంగా ఉండాలి

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ అంబేద్కర్ యువసేన రాష్ట్ర (తాయ్స్) అధ్యక్షులు సావనపెల్లి రాకేష్.,

ఇల్లంతకుంట జూలై 12(జనంసాక్షి)

ఇల్లంతకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లోనే ఉంది, అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తూ దేశ గౌరవాన్ని ఖ్యాతిని పెంపొందించే క్రమంలో యువత కృషి చేయాలనీ అన్నారు, నేడు స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ ప్రతి ఒక్కరి చేతుల్లో ఉన్నాయి, సాంకేతికతను నైపుణ్యాల అభివృద్ధి కి వాడుకోవాలి కానీ సోషల్ మీడియా వ్యామోహం లో పడి విలువైన సమయాన్ని, జీవితాన్ని వృధా చేసుకోకూడదు, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు, దురదృష్టవశాత్తు కొంతమంది యువకులు నేడు డ్రగ్స్, మద్యం, దూమపానం వంటి చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు తల్లిదండ్రులు కలలుగన్న ఆశలను నిర్వీర్యం చేస్తున్నారు,శరీరక, మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంచుకొని వ్యసనాలకు నో.. చెప్పే ధైర్యం యువతకు ఉండాలి.ఓటు హక్కు వినియోగం పర్యావరణ పరిరక్షణ, చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండటం ప్రతి యువకుడి బాధ్యత మహనీయులు కలలుగన్న నవ భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని అన్నారు..

ఇష్టం వచ్చినట్లు మాటలు మాట్లాడితే ఊరుకోం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుఎక్కటి రఘుపాల్ రెడ్డి

వీణవంక ఆగస్టు12(జనం సాక్షి)

హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్‌బాబు కు పెరుగుతున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో రచ్చ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో నిరుపేద కుటుంబాలకు ఇటీవల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేందుకు ప్రణవ్‌బాబు చొరవతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ సహకారంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రణవ్‌బాబు కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కౌశిక్‌రెడ్డి కార్యక్రమంలో వివాదం సృష్టించారని వారు ఆరోపించారు.ప్రణవ్‌బాబు పై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అనుచరులు ఇష్టారీతిన విమర్శలు చేయడం సరికాదని హెచ్చరించారు. దమ్ము,ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని,వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి లాంటి నాయకుడు నియోజకవర్గానికి అవసరం లేదని రానున్న రోజులలో వీణవంక మండలంలో కౌశిక్ రెడ్డి కి తిరగనివ్వమని ఎక్కేటి రఘుపాల్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

తహసీల్దార్ కు మెమోరాండం అందజేసిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు..

ఇల్లంతకుంట జూలై 12(జనంసాక్షి)

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్పిసి పిలుపుమేరకు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లో తహసీల్దార్ రాచకట్ల సురేష్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు సత్వర పరిష్కారం కోసమే మెమోరాండం సమర్పించడం జరిగిందన్నారు. పిఆర్సి నివేదిక తెప్పించి వెంటనే అమలు చేయాలని అలాగే ఆరు విడుతల డిఎలు వెంటనే మంజూరు చేయాలన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, జి . వో నెంబర్ 25 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక్క ఉపాధ్యాయుడు ఉండేలా సవరించాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టడంతో పాటు కేజీబీవి ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలన్నారు. బిఇడి అర్హతలు ఉన్న ఉపాధ్యాయులందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు కల్పించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 జీరో కింద జీతాలు చెల్లించాలని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సరిపడా పుస్తకాలు యూనిఫార్మ్స్ వెంటనే అందించాలని, మధ్యాహ్న భోజనంలో మెను సవరించి, మధ్యాహ్న భోజన వర్కర్లకు నెలనెలా జీతాలు అందించాలన్నారు.ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ఇ ఎహెచ్ఎస్ లో ఉపాధ్యాయుల జీతంలో కోత విధిస్తున్నప్పటికీ ఏ ఒక్క ఉపాధ్యాయునికి సరైన ట్రీట్మెంట్ అందడం లేదని అన్ని ఆసుపత్రిలో వైద్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ బిటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తూముకుంట నరేందర్ రెడ్డి డీటీఫ్ మండల అధ్యక్షులు, రామేశ్వర్ రెడ్డి డీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్, సుద్దాల రమేష్ ప్రధాన కార్యదర్శి, ఆడెపు సంపత్ కుమార్ బిటీ ఫ్ మండల అధ్యక్షులావుడియా శ్రీనివాస్, టీపిటీఫ్ మండల అధ్యక్షుడు కాసారం కృష్ణ రెడ్డి, వేముల అశోక్ రెడ్డి, పత్తి వంశీ దర్ రెడ్డి, సుద్దాల రమేష్ పాల్గొన్నారు.

మేడిపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

మేడిపల్లి,ఆగస్టు 12 (జనంసాక్షి):

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో రానున్న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతి ఐక్యత, ప్రజల్లో జాతీయ భావం పెంపొందించడం కోసం నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల శాఖ ఆధ్వర్యం లో బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి జె పి మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ దేశంలో జాతీయ భావం పెంపొందించడం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా జాతి ఐక్యత ఁ దేశ గౌరవం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమ తధానంతరం మేడిపల్లి గ్రామానికి చెందిన మెట్టు ప్రకాష్ భారత సైన్యంలో పనిచేసి ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా సైనికునికి పూలదండ వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి మండల సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, దొంగ రాజు, సర్పంచులు తొగరి రాజమని లక్ష్మీపతి, తోపారపు శ్రావణి రవికుమార్ , ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు రాచర్ల హనుమాన్లు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేదరి శ్యామ్, యువ మోర్చా మండల అధ్యక్షులు దాసరి రఘు, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపిటిసి మేకల రాజు, మోర్చాల కార్యదర్శులు చంద రమేష్, బోయిని రఘు, నల్ల నరేందర్, హనుమంత చారి, అదే రమేష్, వడ్లగట్ట గణేష్, గణేష్, సురకంటి జీవన్,ఇట్ట సత్యనారాయణ, నల్ల రాజారెడ్డి, మేకల రంజిత్, పంచారి రాజశేఖర్, మోహన్, బండారి నరేష్, సురేందర్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్వియన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆర్జీ-2 జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)అగస్టే 12:

ఆ ర్జీ?2 ఏరియా పరిధిలోని ఓసీపీ?3, సీహెచ్పీ, వీకేపీ మైన్ తదితర డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న కన్వియన్స్ డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ?2 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర తిరుపతి, ఆర్జీ?2 బ్రాంచ్ కార్యదర్శి గండం సాంబశివరావు ఆధ్వర్యంలో డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 గంటల డ్యూటీ చేస్తున్న డ్రైవర్లకు జీవో ప్రకారం సుమారు రూ.35 వేల వేతనం చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం రూ.18 వేల వరకు మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా 8 గంటల డ్యూటీకి జీవో ప్రకారం రూ.23 వేల వేతనం రావాల్సి ఉండగా, కేవలం రూ.13 వేల వరకు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. దీనికితోడు సీఎం పీఎఫ్ పేరుతో అక్రమంగా రూ.9 వేల నుంచి రూ.13 వేల వరకు నగదు కట్ చేస్తున్నారని, ఆ మొత్తాన్ని డ్రైవర్ల సీఎం పీఎఫ్ ఖాతాల్లో జమ చేయడం లేదని ఆరోపించారు.జీవో ప్రకారం డ్రైవర్లకు రావాల్సిన వేతనాలను పూర్తిస్థాయిలో చెల్లించాలని, సీఎం పీఎఫ్ పేరుతో అక్రమంగా కట్ చేసిన మొత్తాలను తిరిగి డ్రైవర్ల ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని జీఎంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లు పూదరి శ్రీనివాస్, కందుల రాజేష్, సుధాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, సతీష్, రాజు, మహర్షి, నరేష్, తాజ్, వెంకటస్వామి, నాగేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక

◆రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలో సత్తా చాటిన విద్యార్థులు

◆పారమిత పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు

కరీంనగర్ అర్బన్, ఆగస్టు 12 (జనంసాక్షి) : స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు14వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో బంగారు, రజిత పతకాలు సాధించి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఈ నెల 8 నుండి 10 వరకు చొప్పదండి లోని రాష్ట్ర తైక్వాండో క్రీడా సమాఖ్య అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల తైక్వాండో ఛాంపియన్ షిప్ పూమ్‌సే విభాగంలో పారమిత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న షేక్ ఆరిఫ్ పాషా, ఆసంపల్లి శ్రీమాన్, సామల యశ్వంత్ బంగారు పతకాలు సాధించగా, 5వ తరగతి చదువుతున్న బర్రె మాన్య శ్రెర్లిన్, గిట్టవేని రిశ్విక్ రజిత పతకాలు సాధించారు. వారిలో ఆసంపల్లి శ్రీమాన్, సామల యశ్వంత్, గిట్టవేని రిశ్విక్, అక్టోబర్ 2 నుండి 4 వరకు ఇండోర్ మధ్యప్రదేశ్ లో, మధ్యప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించబోవు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలో పథకాలు సాధించిన

వారిని పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయు కోచ్ నరేడ్ల కిరణ్ కుమార్ లు అభినందించారు.

మంథని మున్సిపాలిటీ పరిధిలో చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

మంథని, ఆగస్టు 12, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ ల చేయూత సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్, వైస్ చైర్మన్ ముస్కుల మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ లు తెలిపారు. చేయూత పింఛన్ పొందేందుకు అర్హత ఉన్న వారు 2026 ఆగస్టు 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అలాగే అర్హులైన వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోగలరు. అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారు లను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో చేయూత పింఛన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్ పొందని వారు ఆగస్టు 30 లోపు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎఫ్ ఎల్ ఎన్ ప్యానల్ ఇన్స్ పెక్షన్ టీం నిబంధనల ప్రకారం నియమించాలి

టి ఎస్ యూటీఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు..

జగిత్యాల జిల్లా జనం సాక్షి : జిల్లాలో ఏర్పడిన ఎఫ్ ఎల్ ఎన్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం నియామకాలను గతంలో మాదిరిగానే నిబంధనలకు అనుగుణంగా రాత పరీక్ష నిర్వహించి నియామకాలు చేపట్టాలని, గత విద్యా సంవత్సరం పనిచేసిన ఇన్స్పెక్షన్ టీం లకు రవాణా భత్యాలను చెల్లించాలని జిల్లా విద్యాధికారి కే. రాముకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ లు వినతి పత్రం అందజేశారు.

మృతుడి కుటుంబానికి రూ99,748 ఆర్థిక సాయం అందజేత

రేకొండ పురుషుల పాడుపు సంఘం ఆధ్వర్యంలో నామినీకి నగదు పంపిణీ..

చిగురుమామిడి ఆగస్టు 12 (జనంసాక్షి): సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని రేకొండ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గోపగోని రమేష్ ఇటీవల మృతి చెందారు.ఆయన మరణంతో కుటుంబానికి రావాల్సిన పొదుపు మొత్తాలను సంఘం ప్రతినిధులు బుధవారం రజిత(నామినీ)కు అందజేశారు.రమేష్‌కు రావాల్సిన నియమిత పొదుపుల బోనస్ 12వేలు,సాధారణ పొదుపులు 7,748రూపాయలు,సామూహిక నిధి క్లెయిమ్ 1, 2ద్వారా 70వేలు, అభయ నిధి కింద 10వేలు మొత్తంగా 99,748 రూపాయల నగదును నామినీకి అందజేసినట్లు సంఘం అధ్యక్షులు చెంచాల దిలీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్,సంఘ పాలకవర్గ సభ్యులు కటుకోజుల రవీంద్ర చారి, పిరాల్ల తిరుపతి,పోగుల రవీందర్,పిరిల్ల వేణు,చంచల భూమేష్,కనకం రఘు,చంచల వెంకటస్వామి,చంచల సురేష్,సమితి గణకులు అనగోని వీరన్న,సంఘ గణకులు బేరి హరీష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం..

గోదావరిఖని, జనంసాక్షి: కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దతించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు.బుధవారం రోజున కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ ప్రజా చైతన్య యాత్ర రామగుండం లో ఎల్బీ నగర్ సిపిఐ జెండా వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సిపిఐ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.దేశవ్యాప్తంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి, యువజన, మహిళ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి భారత కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న దేశవ్యాప్త నిరసన ఉద్యమంలో భాగంగా ప్రజా చైతన్య యాత్ర అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విద్యార్థులకు చదువుకునే హక్కు లేకుండా పేపర్ లీకేజీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును చెలగాటం ఆడుతున్నదని, మతతత్వాన్ని పోషిస్తూ కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశంలో అశాంతికి కారణమవుతుందని, ధరల పెరుగుదలతో సామాన్యుల బతుకులు ఆగం చేస్తూ, దేశ సంపదను బడా బాబులకు ధారతత్వం చేస్తుందని అందుకే సిపిఐ ఆధ్వర్యంలో బిజెపి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో సెప్టెంబర్ 1న ఢిల్లీ రాజధానిగా రామ్ లీలా మైదాన్ భారీ బహిరంగ సభ సిపిఐ ఆధ్వర్యంలో జరగబోతుందని దీనిని జయప్రదం కోసం దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర సిపిఐ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ , సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, ఓదమ్మ , శనిగరపు చంద్రశేఖర్ , అన్నం లక్ష్మీనారాయణ, ఎజ్జ రాజయ్య, రాణవేణి సుధీర్, బంగారం చంద్రయ్య, కలువల జగన్, ఆశాల రమ, బూడిది మల్లేష్, పోతురాజు నాగరాజు, నాగరాజు , కళ్ళపెల్లి నవీన్ ,ఆసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

- ప్రతి హృదయంలో దేశభక్తి..

- దేశం కోసం సేవ చేసిన మాజీ సైనికులకు సత్కారం..

గోదావరిఖని, జనంసాక్షి : భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పీజీ కాలేజ్ గ్రౌండ్‌లో వాకర్స్‌కు జాతీయ పతకాలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అందజేశారు.ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి సేవలందించిన మాజీ సైనికులను కందుల సంధ్యారాణి శాలువాలతో ఘనంగా సత్కరించారు. దేశం కోసం సేవ చేసిన వీర సైనికులను గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, వారిని సన్మానించుకోవడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆమె అన్నారు.

ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎస్. గంగరాజు, ఈ. శ్రీను, పి. భాస్కర్, కార్తీక్, ఎం. జర్మయ్య, టి. రాముడు, ఎ. అంబారావు, వి. శ్రీనివాస్, లక్ష్మణ్ సింగ్, ఎన్. శంకర్, ఎస్.కె. నజీబ్, ఎస్. సుధాకర్, శ్యాం కుమార్, నాగరాజు, సంతోష్, నరసింహులు, రాంబాబు, బి. పోచన్నలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కందుల సంధ్యారాణి మాట్లాడుతూ భారతదేశంలో జన్మించడం, భారతీయులుగా జీవించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. భారతదేశం సమానత్వానికి ప్రతిరూపమని, మన సంస్కృతి?సంప్రదాయాలకు నిలయమని, ఎందరో మహనీయుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని, జాతీయ ఐక్యతను, సమగ్రతను చాటాలని రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య దినోత్సవం మన దేశ సమగ్రత, ఐక్యత, దేశభక్తిని చాటే గొప్ప సందర్భమని, ఆగస్టు 10 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములై తమ దేశభక్తిని చాటాలని కోరారు. భావితరాలకు దేశభక్తి, జాతీయ ఐక్యత విషయంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.

అనంతరం వాకర్స్, మాజీ సైనికులతో కలిసి దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా జాతీయ జెండాలను చేతబూని 'భారత్ మాతా కీ జై', 'వందే మాతరం' తదితర నినాదాలతో దేశభక్తిని చాటారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీజేపీ నాయకులు కోడూరి రమేష్, పాకాల నరసింహారెడ్డి, బియ్యాల మహేందర్, కొట్టే నరేష్, బండారి శ్యామ్ పటేల్, జక్కన బాలు, ఆకునూరి రమేష్, జక్కుల ప్రవీణ్, వెల్తూరి సరిత?రాజయ్య, ఏరుకొండ తిరుపతి, మీస వికాస్, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ సంక్షేమ పథకాల సమస్యల కోసం తనను సంప్రదించండి

- 7వవార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్

సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) :
మస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఏడో వార్డ్ కౌన్సిలర్ ఉ ట్ల వర ప్రదీప్ కోరారు. బుధవారం ఏడో వార్డులో ని తన కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు, పారుశుద్ధ్యం, డ్రైనేజీ లపుడికతీత కోసం, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలకు అర్హులైన ,వారు అధికారులను లేదా తనను సంప్రదించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఎం ఎల్ ఏ చింతకుంట విజయరమణారావు సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల,31వ తేదీ వరకు గడువు విధించినట్లు తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేయూత పింఛన్లకు సంబంధించి వివిధ కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు, అవసరమైన పత్రాలను అధికారులు వెల్లడించారు. వితంతు పింఛన్ కోసం 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలి. భర్త మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికేట్) సమర్పించాలన్నారు.ఒంటరి మహిళల పింఛన్కోసం భర్త వదిలివేసిన మహిళలు 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలని, విడాకుల పత్రం, కోర్టు ఉత్తర్వులు లేదా విడిపోయినట్లు తెలిపే పత్రంతో పాటు కనీసం ఒక సంవత్సరం విడిపోయి ఉన్నట్లు నిర్ధారణతో పాటు తహసీల్దార్ నిర్వహించిన స్థానిక విచారణ నివేదిక సమర్పించాలన్నారు. అవివాహిత మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో 30 సంవత్సరాలు, పట్టణ ప్రాంతాల్లో 35 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండి వార్డు ఆఫీసర్ ధృవీకరణ పత్రం జతచేయాలన్నారు. దివ్యాంగుల పింఛన్ కోసం దరఖాస్తుదారు వయస్సుతో సంబంధం లేకుండా 40 శాతం వైకల్యం కలిగి ఉండాలి. విజువల్ లోపం ఉన్నవారికి 51 శాతం వైకల్యం ఉంటే సరిపోతుందాన్నారు. యూడీఐడీ లేదా సదరం సర్టిఫికేట్ సమర్పించాలన్నారు.కల్లు గీత కార్మికులు పింఛన్ కోసం 50 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు వుండటంతో పాటు అబ్కారీ ప్రొహిబిషన్ ఎక్సైజ్,శాఖ జారీ చేసిన కల్లు గీత కార్మిక సహకార సంఘ సభ్యత్వ ధృవీకరణ పత్రం అవసరమన్నారు. చేనేత కార్మికులు పింఛన్ కోసమా 50 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలని. చేనేత, జౌళి శాఖ జారీ చేసిన ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు.ఫైలేరియా బోదకాలు బాధితులు వయస్సుతో సంబంధం లేకుండా గ్రేడ్-టూ గ్రేడ్-త్రీ ఫైలేరియాసిస్ బాధితులు అర్హులని, . జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ద్వారా నమోదు, ధృవీకరణ పత్రం జాతచేయాలన్నారు. దయాలసిస్ బాధితులు పింఛన్ కోసం వయస్సుతో సంబంధం లేకుండా ప్రస్తుతం దయాలసిస్ చికిత్స పొందుతున్న వారు అర్హులని, ఆరోగ్యశ్రీ హెల్త్కేర్ ట్రస్ట్ ద్వారా నమోదు, ధృవీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, మున్సిపల్ కమిషనర్ కమిషనర్ టి రమేష్ కోరారు.

తహసిల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య యత్నం

సుల్తానాబాద్,ఆగస్టు 12 (జనంసాక్షి) :
మండలంలోని కదంబపూర్ గ్రామానికి చెందిన రైతు గోస్కుల రవీందర్ తహసిల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే కదంబపూర్ గ్రామంలో సర్వే నంబర్ 264 లో 20 గుంటల పట్టా భూమి ఉన్న రవీందర్ గత కొంతకాలంగా పక్కనే ఉన్న చింతల రాఘవ రెడ్డి భూమి సర్వే నంబర్ 246, 249, 250 పక్క పక్కన భూములు ఉన్నాయని గతంలో రాఘవరెడ్డి ఇద్దరి భూముల మధ్య నక్షకు త్రోవ ఉందని ఆర్ ఐ, డి ఐ లకు సర్వేకు దరఖాస్తు చేసుకోగా అధికారులు కొలతలు చేసి నక్షకు ఉన్న దారిని ధృవీకరించడంతో రాఘవరెడ్డి త్రోవ కు మట్టి పోస్తుండగా గోస్కుల రవీందర్ ఆడ్డు కోవడంతో కేసు సైతం నమోదయిందని ఎస్సై తెలిపారు. రెవెన్యూ అధికారుల రికార్డు ప్రకారం దారి ఉందని తాసిల్దార్ సైతం వివరించారు.అయినప్పటికీ రవీందర్ భూమి తనదేనంటూ వాదిస్తూ తాసిల్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగడంతో హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలి..

- ఆర్జీ-1 జీఎం డి.లలిత్కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి :
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్కుమార్ అధికారులను ఆదేశించారు.ఈ నెల ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న జాతీయ జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు,ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమాలకు చేపట్టవలసిన ఏర్పాట్లపై జీఎం డి.లలిత్కుమార్ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వేడుకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు,ఇతర అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.వేడుకల ప్రాంగణంలో వర్షం నుంచి రక్షణ కల్పించే విధంగా షామియానాలు,సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అతిథులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తదితరులకు అనుకూలంగా ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈసారి వేడుకల్లో ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రతి ఒక్కరూ జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఫొటోలు తీసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు జనరేటర్ను సిద్ధంగా ఉంచాలని ఎలక్ట్రికల్ విభాగం అధికారులను ఆదేశించారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే వేదిక, సౌండ్ సిస్టమ్, లైటింగ్, జాతీయ జెండా ఆవిష్కరణ ప్రాంతం తదితర ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే అతిథులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.సివిల్, ఎలక్ట్రికల్, పర్సనల్, సేఫ్టీ, హెల్త్, సెక్యూరిటీ, తదితర అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి,తమకు కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జీఎం శ్రీ లలిత్ కుమార్ సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రామగుండం ఏరియా-1 ప్రతిష్టను ప్రతిబింబించేలా క్రమశిక్షణతో, వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు.ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రాజాజీ, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, అధికారులు జితేందర్సింగ్,రమేష్, డేవిడ్,కర్ణ,ప్రతాప్ గిరిరాజు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ,వేణు, శ్రావణ్కుమార్, హనుమంతరావు, రాజేష్,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి..

- కేసు దర్యాప్తు పురోగతిని ఆన్లైన్లో నమోదు చేయాలి..ల- విధుల్లో అలసత్వం,నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు..- సీపీ అంబర్ కిషోర్ ఝా..

గోదావరిఖని, జనంసాక్షి : పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి,నాణ్యమైన దర్యాప్తు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. విధుల్లో అలసత్వం,నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా కమిషనరేట్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు,దర్యాప్తు పురోగతి,నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న, పాత కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్ 2.0లో ప్రతి కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు,దర్యాప్తు అధికారులు సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. నిందితుల అరెస్టుల్లో ఎలాంటి జాప్యం చేయరాదని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, ఎన్డీపీఎస్ కేసులు, నేరాల పెరుగుదలకు సంబంధించిన కేసులు,కీలక నివేదికల పెండింగ్ అంశాలపై డీసీపీలు,ఏసీపీలు తమ పరిధిలోని కేసులను సీసీటీఎన్ఎస్ ద్వారా క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు.పెండింగ్లో ఉన్న ఈ-సమన్లను త్వరితగతిన పరిష్కరించి,వాటి పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత కేసులు, చిట్ఫండ్, ఆర్థిక నేరాలు, సీఎంఆర్ బియ్యం అక్రమ మళ్లింపు కేసుల్లో ఆన్లైన్లో వివరాల నమోదు, నిందితుల అరెస్టులు తదితర పెండింగ్ అంశాలను సమీక్షించారు.ఆర్థిక నేరాల్లో ఆస్తుల గుర్తింపు, స్వాధీనం, జప్తుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్థిక నేరాల కేసుల్లో నిబంధనల ప్రకారం ఆస్తుల జప్తు ప్రక్రియను తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు.కొత్త నేర న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఇతర రాష్ట్రాలు,జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ కేసుల దర్యాప్తులో అవసరమైన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని ఆదేశించారు. జీఆర్ఎం,ఎంఆర్ఎం పనితీరును మెరుగుపరుచుకోవాలని, సమన్వయ పోర్టల్పై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.ప్రతి ఆన్లైన్ శిక్షణ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై తమ పరిజ్ఞానాన్ని పెం పొందించుకోవాలని తెలిపారు. గంజాయి,అక్రమ ఇసుక రవా ణా, పేకాట,ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ తరలింపు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వ హించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని సీపీ తెలిపారు. సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.నేరం జరిగిన వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి,ప్రజల ఫిర్యాదులను స్వీకరించి,వారికి పోలీసులపై నమ్మకం, భరోసా కలిగేలా వ్యవహరించాలని ఆదేశించారు. పోలీసుల ప్రవర్తనే పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని సీపీ స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్రెడ్డి,అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్కుమార్,టాస్క్ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్రావు,సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇతర సీఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ఆసుపత్రుల్లో పారిశుధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

- పెద్దపల్లి ఐడీఓసీలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :
జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను అవసరాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని అవసరమైన ఆసుపత్రులకు సర్దుబాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాలు, వార్డులు, వైద్య గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి తక్షణమే చికిత్స అందేలా చూడాలని తెలిపారు.
వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి ఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోడిగ్రేడబుల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో సమస్య పరిష్కారమయ్యే వరకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా వ్యర్థాలను సురక్షితంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ వ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వైద్య సేవల సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పవిత్ర, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు చేరువగా యువత ముందుకు సాగాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

- డ్రగ్స్‌కు దూరం.. మారథాన్‌కు స్వాగతం

- పెద్దపల్లి ఐడీఓసీలో కరీంనగర్ హాఫ్ మారథాన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :
డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ క్రీడలు,వ్యాయామాలను జీవితంలో భాగంగా చేసుకొని యువత ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం, డ్రగ్స్ రహిత యువతే లక్ష్యంగా సెప్టెంబర్ 27న నిర్వహించనున్న లినాలుగో కరీంనగర్ హాఫ్ మారథాన్‌లి పోస్టర్‌ను పెద్దపల్లి ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలు, వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి శారీరక వ్యాయామాలను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు చురుకైన జీవనశైలిని కొనసాగించవచ్చని తెలిపారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

- డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు చేరువగాలి
యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వంటి సానుకూల కార్యకలాపాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ నడక, పరుగు, వ్యాయామం వంటి వాటిని జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. హాఫ్ మారథాన్‌లో యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లిడీఎంఓ ప్రవీణ్ రెడ్డి, కేఆర్‌సీఏ అధ్యక్షులు శ్రీ పసుల మహేష్, శ్రీ మహిపాల్ రెడ్డి, శ్రీ రవీందర్‌లి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బిల్లులు రాక ప్రజల అవస్థలు

- చివరి బిల్లు కోసం ప్రజలు ఎదురుచూపులు. నిరుపేదల స్వప్నం ఫలించని వేళ

- అధికారులు స్పందించి వెంటనే బిల్లులు మంజూరు చేయాలి

సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) :
ఇందిరమ్మ చివరి బిల్లులు రాక గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు ఫలిస్తాయి అనుకుంటే,చివరి బిల్లు రాక గత మూడు నెలలుగా ప్రజలు ఎదురుచూస్తున్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అధికారులలో గానీ చలనం లేకపోవడం సిగ్గుచేటని, బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ మండల కన్వీనర్ ఆవునూరు సతీష్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన నిరుపేదలు తమ ఇంటి నిర్మాణం కోసం అప్పు చేసి మరీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేసుకుంటున్నారని కానీ ఇప్పటివరకు మూడు బిల్లులు మంజూరు చేసిన ప్రభుత్వం చివరి బిల్లు నిలిపివేయడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు .ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే ఇందిరమ్మ ఇంటి చివరి బిల్లును విడుదల చేయాలని లేనియెడల ధర్మసమాజ్ పార్టీ బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ సుల్తానాబాద్ మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ స్టీరింగ్ కమిటీ మెంబర్ ఆవు నూరి సతీష్ హెచ్చరించారు.

హనుమాన్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు..

అంతర్గాం, జనంసాక్షి :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్‌రెడ్డి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ దంపతులు బుధవారం గోలివాడలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమాన్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దంపతులు, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

ఫాసిస్ట్ విధానాలను ప్రతికటించటమే సీతారాం ఏచూరి కి అర్పించే నిజమైన నివాళి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు

పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :
సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతిని పురస్కరించుకొని బుధవారం పెద్దపల్లి శాంతినగర్ లోని పార్టీ కార్యాలయం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి మార్క్సిజాన్ని అధ్యయనం చేసి భారతదేశంలో సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలని నిర్ణయించుకొని జీవితాంతం తన సిద్ధాంతాన్ని ఆచరించడం కోసం కృషి చేశారని అన్నారు, పార్లమెంటు సభ్యుడిగా అనేక ప్రజా సమస్యలను లేవనెత్తడంతోపాటు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను కళ్ళకు కట్టినట్టు ప్రజలకు తెలియజేయడంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. వామపక్షాలతో పాటు లౌకిక శక్తుల్ని భారతదేశంలో ఏకతాటి పైకి తేవడంలో కీలక భూమిక పోషించారు,జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో పిహెచ్డి పూర్తి ఏసి గోల్డ్ మెడల్ స్టూడెంట్ గా అనేక అవకాశాలు ఉన్న వాటిని తోసిపిచ్చి భారతదేశంలో సమసమాజ నిర్మాణం తన కర్తవ్యం గా భావించి త్యాగనిరతితో పోరాడిన యోధుడు సీతారామ్ ఏచూరిగారని అన్నారు, వారిని స్మరించుకోవడం అంటే నేడు ఫాసిస్టు తరహా విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడమే నిజమైన నివాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్, నాయకులు మోదుంపల్లి శ్రావణ్, శ్రీనివాస్ రెడ్డి,సౌజన్య,తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ పింఛన్లు..

వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్

సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) :
అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయిస్తానని ఆరవ వార్డు కౌన్సిలర్ భాగం సాయికిరణ్ స్పష్టం చేశారు. మంగళవారం సాయికిరణ్ ఆరవ వార్డులో పర్యటించి పలువురి నుండి పింఛన్ల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆరవ వార్డులో నీటి నిలువలు లేకుండా వర్షపు నీరు వెళ్లేందుకు గాను రెండు పైపులను అమర్చారు. వర్షపు నీరు రాకుండా, నీటి నిల్వలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సాయికుమార్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మెయిన్ రోడ్ గుండా క్రింది నివాసాలకు వర్షపు నీరు వెళ్లకుండా రెండు పైపులు అడగగానే అందించి వార్డు,ప్రజలకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సాయి కిరణ్ మాట్లాడుతూ ఆరవ వార్డు ప్రజలకు, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి హేమను రాజు,ఆరేపల్లి కిరణ్ తో పాటు న్యాతరి శంకర్,మున్సిపల్ సిబ్బంది మహేష్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మేడారం జాతరను దర్శించుకున్న సర్పంచులు

ఎలిగేడు,ఆగస్టు 12(జనంసాక్షి) :

ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల సర్పంచులు బుధవారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం జాతరను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,అలాగే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తాము అమ్మవార్లను ప్రార్థించినట్లు సర్పంచులు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

ఎలిగేడు,ఆగస్టు 12(జనంసాక్షి) :

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోగులకు ఉచిత అల్పాహారం పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ నిస్సీక్రిష్టీనా ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు,బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు అమరగొండ గంగయ్య ఆసుపత్రిలోని 25 మంది పేషెంట్లకు ఈ అల్పాహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండల ప్రజల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే ఉచితంగా కూరగాయలు,జొన్న అంబలి,మజ్జిగ వంటివి పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.ముఖ్యంగా కరోనా కష్టకాలంలో మండల ప్రజలను ఆదుకునేందుకు ఉచితంగా కూరగాయలు అందజేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ప్రజలకు సేవ చేయడం తన భాగ్యంగా భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

చందుర్తి (జనం సాక్షి):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా దేశ సమైక్యత సార్వభౌమత్వం దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.

అలాగే నేటి యువత దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవిస్తూ దేశం ముందు మనం తరువాత అనే భావనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్, హన్మయ్య చారి, పెరుక గంగరాజు, బోరుగాయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు సమాచారంతో పొందిన అనుమతులు రద్దు - వేములవాడ మున్సిపల్ కమిషనర్

వేములవాడ, ఆగస్టు 12 (జనంసాక్షి):

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని జగిత్యాల బస్‌స్టాండ్ గెజిట్ ప్రాంతం (సర్వే నంబర్ 853)లో నిబంధనలకు విరుద్ధంగా పొందిన రెండు అనుమతులను రద్దు చేసినట్లు వేములవాడ మున్సిపల్ కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చందుర్తి, రాజన్న సిరిసిల్ల ప్రాంతాలకు చెందిన దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలను పరిశీలించగా వారు దరఖాస్తులో చూపించిన స్థలానికి, అనుమతి పొందిన ప్రదేశానికి తీవ్ర వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.?ఈ విషయమై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మార్గదర్శకాల ప్రకారం వివరణ కోరుతూ దరఖాస్తుదారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, అయితే నిర్దిష్ట గడువులోగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని కమిషనర్ స్పష్టం చేశారు. దీంతో తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019, సెక్షన్ 176(9) ప్రకారం ఆ రెండు అనుమతులను బుధవారం రోజున రద్దు చేశామని వెల్లడించారు. అనుమతుల కోసం వారు చెల్లించిన రుసుమును మున్సిపాలిటీ ఖాతాలోనే నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు భవిష్యత్తులో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు స్థల వివరాలు, పత్రాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

సర్ ప్రక్రియపై జిల్లా కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సమీక్ష

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులతో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ సర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో సర్ ప్రక్రియ ఎలా జరుగుతోంది,ప్రజల నుంచి ఎలాంటి స్పందన వచ్చింది,ఇంటింటి సర్వే సందర్భంగా ఎదురైన సమస్యలు,ఓటర్ల వివరాల పరిశీలన తదితర అంశాలపై జిల్లా కార్యవర్గ సభ్యులు,నాయకులను ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్పొరేటర్లు, ముఖ్య కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి..

○కేసు దర్యాప్తు పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి..
○విధుల్లో అలసత్వం,నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు..
○ సీపీ అంబర్ కిషోర్ ఝా..

గోదావరిఖని, జనంసాక్షి :

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి,నాణ్యమైన దర్యాప్తు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు.విధుల్లో అలసత్వం,నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా కమిషనరేట్ పరిధిలోని పెండింగ్ కేసులు,నిందితుల అరెస్టులు,దర్యాప్తు పురోగతి,నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న, పాత కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్ 2.0లో ప్రతి కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు,దర్యాప్తు అధికారులు సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. నిందితుల అరెస్టుల్లో ఎలాంటి జాప్యం చేయరాదని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, ఎన్‌డీపీఎస్ కేసులు, నేరాల పెరుగుదలకు సంబంధించిన కేసులు,కీలక నివేదికల పెండింగ్ అంశాలపై డీసీపీలు,ఏసీపీలు తమ పరిధిలోని కేసులను సీసీటీఎన్ఎస్ ద్వారా క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఈ-సమన్లను త్వరితగతిన పరిష్కరించి,వాటి పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత కేసులు,చిట్‌ఫండ్, ఆర్థిక నేరాలు, సీఎంఆర్ బియ్యం అక్రమ మళ్లింపు కేసుల్లో ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, నిందితుల అరెస్టులు తదితర పెండింగ్ అంశాలను సమీక్షించారు.ఆర్థిక నేరాల్లో ఆస్తుల గుర్తింపు,స్వాధీనం, జప్తుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్థిక నేరాల కేసుల్లో నిబంధనల ప్రకారం ఆస్తుల జప్తు ప్రక్రియను తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు.కొత్త నేర న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇతర రాష్ట్రాలు,జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ కేసుల దర్యాప్తులో అవసరమైన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, సమాచార సాంకేతికతకు సంబంధించిన కేసులను నిర్దేశిత ప్రామాణిక విధానాల ప్రకారం నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జీఆర్ఎం,ఎంఆర్ఎం పనితీరును మెరుగుపరుచుకోవాలని,సమన్వయ పోర్టల్‌పై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.ప్రతి ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పేకాట,ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ తరలింపు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని సీపీ తెలిపారు.సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.నేరం జరిగిన వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి,ప్రజల ఫిర్యాదులను స్వీకరించి,వారికి పోలీసులపై నమ్మకం, భరోసా కలిగేలా వ్యవహరించాలని ఆదేశించారు.పోలీసుల ప్రవర్తనే పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని సీపీ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యానికి ఎలాంటి తావివ్వకూడదని తెలిపారు. అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి,అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్‌కుమార్,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు,సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇతర సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.